సిమ్లాసభ వైఫల్యం: డాక్టర్ ముఖర్జీ ప్రకటన —2-వ పేజీ

సహకార ఉద్యమ లక్ష్యాలు —4-వ పేజీ

ఆంధ్రపత్రిక.

3/62 83

The Andhra Patrika, Madras. } Regd. No: 1118. Vol 32. THURSDAY. 19th July, 1945. No. 92. వెల ఒకఅణా. { Founder : K. Nageswara Rao.

వేవెల్ రాజీనామా? —2-వ పేజీ

ఏలూరు దొమికేసు అరెస్టులు —3-వ పేజీ

"కాంగ్రెస్ ప్రస్తుతం రాష్ట్రములలో మంత్రివర్గముల నెలకొల్పదు"

"భారత ప్రభుత్వం లాంటి అసమర్థ ప్రభుత్వంప్రపంచంలోఎక్కడాలేదు"

లాహోర్ సభలో పండిట్ నెహ్రూ ప్రసంగం

'సిమ్లాసభ వైఫల్యానికి కాంగ్రెస్ కారణం కాదు'

లాహోరు, జులై 17 : "ప్రజలు తప్పులు చేసినారు. కొంచెం తటపటాయించారు. పొరబడినారు. అయినా ముందుకు సజచినారు. దారుణమైన నిర్బంధచర్యలను నిర్లక్ష్యం చేసినారు. లొంగిపోవడానికి నిరాకరించినారు. పలాది ప్రదేశములలో పోలీసులు, సైనికదళములు కాల్పులు సాగించినారు. ప్రజలు ధైర్యంగా అన్నింటినీ ఎదుర్కొనినారు. జర్మన్‌నాబీలు రాక్షసంగా ప్రవర్తించినారు. సందేహము లేదు. కాని వారి ప్రవర్తనతో సరిపోల్చగల ప్రవర్తనలు బ్రిటిష్ ఇండియాలో చాలా గలవు"

అని పండిట్ జవహరలాల్ నెహ్రూ స్టేషన్ ప్రాంతంలో ఏర్పాటైన గొప్ప బహిరంగసభలో ఉపన్యసిస్తూ చెప్పినారు. (ఉపన్యాసం మొదటిభాగాలు, ఆగస్టు సంఘటనలకు సంబంధించి నిన్నటి పత్రికలో ప్రచురణ అయినవి.)

పంజాబ్ పరిస్థితుల పర్యావలోకనం చేస్తూ ఇలా అన్నారు: పంజాబ్‌కథ వేరు. ఇక్కడ ఆరోజులలో ఎన్నతగినది ఏమీ జరుగలేదు. కాని పైకి ఎంతో ప్రాపకం గలిగిఉన్నట్లు కన్పించే పంజాబ్ ప్రభుత్వం కాంగ్రెస్‌వాదుల విషయంలో చాలా వింతగా ప్రవర్తించింది. మానవమర్యాదకు ప్రతికూలంగా ఎన్నో పనులు చేసింది. ఆ ప్రభుత్వాన్ని చూచి జాలిపడుచున్నాను. కాని ఆ ప్రభుత్వ ఉత్తరువులకు మారుమాటలేక లొంగిపోయిన కాంగ్రెస్ నాయకులను, కాంగ్రెస్ సేవకులనూ చూచి మరీ ఎక్కువగా జాలిపడుచున్నాను. ప్రభుత్వాధికారి ఎంట సాధారణ కాంగ్రెస్ వలంటీరుఅయినా సరే తలఒగ్గరాదు. కాంగ్రెస్ ప్రతిష్ట కోలేదే ఇది."

సిమ్లా సమావేశం గురించి మాట్లాడుచూ కథ కంచికిపోయిందన్నారు. కాని సిమ్లా సభను సరియైనదృష్టితో పరిశీలించాలన్నారు. ఒక చిన్నగుట్టచుట్టూ రాపరుంటే అదే మేరువుపర్వతం వలెకన్పించవచ్చునని చెప్పినారు. సభ విఫలమైనందుకు తమ విచారమును వెల్లడించినపిమ్మట ఇలా చెప్పినారు.

"సిమ్లాసభ సఫలంకాలేదని కలవర పడకండి. ఫలించిఉంటే అంతా మరోవిధంగా ఉండేది. భారతదేశాన్ని ఎదుర్కొనే పెద్దసమస్యలు వేనినీ పరిష్కరింప ఈ సభ దలపెట్టలేదు. ఆ సమస్యల పరిష్కారానికి ఒకమార్గాన్ని చూచేందుకు ఒక వీలును కల్పించింది. ఆ వీలును సద్వినియోగం చేయగలమని మేము భావించినాము. కార్యకర్తలకి మంచి సమర్థులైన వారిని మనం పంపేవాళ్లం.

"కాంగ్రెస్‌వల్ల కాన్ఫరెన్సు విఫలం కాలేదు. విఫలమవడానికి అనేక కారణములు ఉండవచ్చును. రాజప్రతినిధే కావచ్చును. ముస్లింలీగే కావచ్చును. సమావేశం ఫలప్రదం కావాలనే మేమంతా కోరగా సభ విఫలమైనది.

"మన దేశంలోని ప్రభుత్వం అంత అసమర్థము, కలుషమైన ప్రభుత్వం ప్రపంచంలో మరెక్కడాలేదు. లంచగొండితనం, కొందరిపై ప్రత్యేకాభిమానం విరివిగా ఉన్నవి. పై అధికారినుంచి కింది అధికారి దాకా వీనిని గురించి విచారమేలేదు. ఇం

2 వ పేజీ చూడుడు

అగస్ట్ సంఘటనల పూర్తి వివరాలు

కాంగ్రెస్‌కార్యాలయం సేకరిస్తున్నది

లాహోర్, జూలై 17 : 1942 లో వర్కింగ్ కమిటీ సభ్యుల అరెస్టు జరిగిన తర్వాత దేశంలో జరిగిన సంఘటనల వివరాలను ఆనంద భవనంలో పనిచేస్తున్న కాంగ్రెస్ కార్యాలయం సేకరిస్తున్నదని యునైటెడ్ ప్రెస్ విలేఖరి తెలుసుకుంటున్నారు.

ఆయా జిల్లాలలో పర్యటనం చేసి ఆగస్టు సంఘటనల వివరాలన్నిటినీ వ్రాసిసంపవలసిందని వివిధరాష్ట్రాలకు ఉత్తర్వులు వెళ్లినవి. 1942 మొదలు ఇప్పటికీ జాతీయ రంగంలో ఏ వర్గంవారు ఏపనిచేసిందీ తెలియజేయవలసిందని కాంగ్రెస్ కార్యాలయం కోరింది. విషయ సేకరణ పూర్తిఅయిన తర్వాత, అఖిలభారత కాంగ్రెస్ కార్యాలయం కరపత్రరూపంలో ఆ వివరాలను అచ్చువేయవచ్చు.

వివరాలు పూర్తిగా దొరికిన మీదట కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ తిరిగి సమావేశమై గత మూడేళ్ల చరిత్రను సమీక్ష చేయవచ్చు. కాంగ్రెసు కార్యక్రమాన్నీ, మిగతా పక్షాల ఎదల కాంగ్రెస్ వైఖరినీ ఆ సమావేశంలో నిర్ణయించవచ్చు.

కరూరు, రాజ్ టెక్స్

వారి పొంపైన చేనేత చీరెలు, దోవతులు, బెడ్‌షీట్సు, టవల్సు మొదలగు రకములనే ఎల్లప్పుడును ఉపయోగింపుడు.

పండిట్ జవహరలాల్ అభిభాషణ

అనుకూల పరిస్థితులు లేకపోవడమే కారణం

సాంఘిక ఐక్యత, భారత స్వాతంత్ర్యం గురించి నెహ్రూ అభిప్రాయాలు

లాహోరు, జులై 17 : "రాష్ట్రాలలో కాంగ్రెసు యిప్పుడు ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయదు. అనుకూలపరిస్థితులు ఉన్నట్లయితే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయవలసిందే! కాని ఇప్పుడు పరిస్థితులు అనుకూలముగా ఉన్నట్లు నాకు తోచడములేదు," అని పండితజవహర్ లాల్ నెహ్రూ పత్రికావిలేఖరుల సమావేశములో చెప్పినాడు.

రాజకీయ స్వాతంత్ర్యానికి సమ్యునల్ సమాఖ్య అవసరమా అని ప్రశ్నించగా జవహర్ ఈవిధముగా చెప్పినాడు.

బందోబస్తుగానూ ముందుకు సాగిపోతూనూ ఉండే దేశానికి ఐకమత్యము అత్యవసరము. వివిధసంఘాలవారున్నూ అన్యోన్య సామరస్యముతో సరిసమాన ప్రతిపత్తితో ఉంటేనే దేశము సుఖముగా ఉంటుంది. ఈ ఐకమత్యము సమకూడక పూర్వమే ఏదేశమయినా రాజకీయముగా స్వతంత్రము కావచ్చును."

పాకిస్థాన్ విషయములో నెహ్రూ పండితుడు యీ విధముగా చెప్పినాడు:

"హిందూదేశములో ఉన్న ముసల్మానులందరికిన్నీ ముస్లింలీగు ఒక్కటే ప్రతినిధి సంస్థగా ఉందని జిన్నా యిప్పుడు వాదిస్తున్నాడు. కాంగ్రెసు జాతీయ సంస్థ. అందరికీ అందులో చోటు ఉంది. ఈ పద్ధతిని కాంగ్రెసు యిప్పుడు మార్చబోలేదు. మారిస్తే దాని పునాదులే కదిలిపోతవి. అది సతనము అయిపోతుంది. అనాదినుంచి ఉన్న కాంగ్రెసు - మేము అంతా పాటుబడి పనిచేస్తున్న కాంగ్రెసు జాతీయ సిద్ధాంతాన్ని మార్చుకోదు.

ఒకవేళ కాంగ్రెసు తన జాతీయ సిద్ధాంతాన్ని ఐకమత్యము కోసము సడలుకొంటే జాతీయతను కోల్పోయి సంపాదించుకొన్న ఐకమత్యమువల్ల వచ్చే లాభము సున్నా. హిందూ - ముసల్మాను సమస్య అంతరాయముగానే ఉంది. అయితే హిందూ ముసల్మాను సఖ్యము కుదిరితేనే కాని స్వాతంత్ర్యము లేదనడము అనుచితము. ముస్లింలీగు ఆశయాలు ఐకమత్యానికి భంగకరములు. ముస్లింలీగు సిద్ధాంతము అనైకమత్యము. లీగు పద్ధతి పురాతనము, మతభావపూరితము. మతాచార్యులే రాజకీయ నాయకులుగానూ రాజకీయ పార్టీగానూ ఉండడము పురాతన పద్ధతి. ముస్లింలీగు మతసంబంధమయిన సంస్థ. ఒకమతస్థులపార్టీ. అందులో ఒక్క ముసల్మాను మతస్థులే సభ్యులు. ఇతరులకు అందులో తావులేదు."

ప్రత్యేక నియోజక వర్గాలు

మహాఘోర తప్పిదము

కేంద్రప్రభుత్వములో హిందువుల మెజారిటి జిన్నాకు భయోత్పాత హేతువయినది.

జిన్నా ఆలోచన ప్రధానముగా మత సంబంధము. కాథలిక్కులు అని కానీ ప్రొటెస్టాంటులు అనీ కానీ యూదులు అని కానీ ఎన్ని కలవిషయములో ఎన్నడూ వినము. ప్రత్యేక నియోజకవర్గాలే ఈ సమస్యకు హేతువులు. సమష్టి నియోజకవర్గాలుగా ఉన్నవనుకొందాము. అప్పుడు ముస్లిములు అధిక సంఖ్యాకులు అని కాని హిందువులు అధిక సంఖ్యాకులు అనీ అనుకోడానికి వీలు కాదు. రాజకీయముగా మహాఘోరమైన తప్పిదము జరిగింది. అందువల్ల వివిధ వర్గాలవారున్నూ ఎవరికి వారేగా అయిపోయినారు. ఏపెట్టెకు ఆపెట్టెగా అయిపోయినారు."

ఇందుకు మార్గాంతరము ఏమిటని ప్రశ్నించగా తిరిగి జవాహర్ పండితుడు ఈ విధముగా చెప్పినాడు.

"ప్రత్యేక నియోజకవర్గాలు పోవలెనని మనము అందరమూ అంగీకరించి ఆ పద్ధతిని తీసివేయవలెను. కాని బలవంతముగా తీసివేయరాదు. ఈ నాటికి పరిపాకము అయిన పరిస్థితులవల్లనైనారిటీలను కాపాడడానికి ఏ విధమయిన ప్రజాస్వామ్యములో నయినా సంరక్షణలు అత్యవసరములు. ఇక్కడ ఈ మన హిందూదేశములో స్థితి తలక్రిందులుగా ఉంది. ఇక్కడ భూస్వాములకూ ధనస్వాములకూ సంరక్షణలు అవసరములు. ఇది అసందర్భము.

హిందూదేశము ఇరాన్ - ఇరాకుల స్థితి అయిపోకూడదని నా అభిప్రాయము. ఆ రెండున్నూ సగము సగము స్వతంత్ర దేశాలు. ఏ పరాయి దేశస్థులయినా ఏ నాడు పడితే ఆ నాడు ఆ దేశాల మీదికి దండెత్తి పోవచ్చును. భారతదేశాన్ని భాగాలు పంచడాని కోసము మేము పాటు పడలేదు. ఇరాన్ - ఇరాక్ దేశాలు పెద్ద రాజ్యాలవారి పార్శ్వ వర్తులుగా ఉన్నవి.

హిందూదేశాన్ని భాగాలుగా పంచినంత మాత్రాన కమ్యునల్ సమస్య పరిష్కారము అయిపోదు. పాకిస్థాన్ విషయములో సరిహద్దు రాష్ట్రములలోనూ అస్సాములోనూ ఓట్లు తీసుకొనేట్లయితే పాకిస్థాను సిద్ధాంతము నెగ్గదు. శిక్కులు హిందువులు భాగాల పంపిణీకి ఒప్పుకోరు. ముస్లిలీగు వారు చెప్పే పాకిస్థాన్ సిద్ధాంతము ప్రకారము పంజాబ్ రాష్ట్రాన్ని బెంగాలు రాష్ట్రాన్ని రెండు రెండు భాగాలుగా విడగొట్టవలసివస్తుంది. భాగాలు పంచక

(2-వ పేజీ చూడుడు)

అగ్రరాజ్యత్రయ నాయక సమావేశం

17-వతేదీ సాయంత్రం 5 గం॥కు ప్రారంభమైంది

ట్రూమన్‌తో స్టాలిన్ లోపాయకారీ సమాలోచనలు

మాస్కో, జూలై 17: అగ్రరాజ్యత్రయ నాయక సమావేశం నేడు సాయంత్రం 5 గంటలకు ఆరంభమైనదని మాస్కో రేడియోలో చెప్పారు.

ఈ సమావేశపు సఫలకు అధ్యక్షరవహించవలసిందని ట్రూమన్‌ను మిగతా ఇద్దరూ కోరారు.

ఈ నాయకులు ముగ్గురూకలిసి ఒక నిశ్చయానికి రావలసిన అంశాల విషయంలో ఒకరి అభిప్రాయాలను ఒకరు తెలుసుకొన్నట్లు తెలుస్తున్నది.

సమావేశం గంటన్నరసేపు జరిగింది. మూడుదేశాల విదేశాంగమంత్రులూకూడా రోజూ సమావేశమౌతూ ఉండాలనీ, నాయకుల సమావేశానికి కావలసిన సమాచార సంచారాలను సమకూర్చుతూండాలనీ నిశ్చయించారు.

జనరల్ లిస్సిమో స్టాలిన్ బర్లిన్ వచ్చినవార్త ఇవ్వాళ సాయంత్రమే మొదటిసారి పబ్లిక్కైనది. సోవియటు నాయకుడు ట్రూమన్‌ను కలుసుకొన్నాడని బర్లిన్‌లోని రాయిటర్ విశేషరి వార్తపంపాడు.

స్టాలిన్ మిలిటరీ యూనిఫారంలో పాట్స్‌డామ్ పరిసరంలోని తాత్కాలిక సైట్‌హౌస్‌కు వచ్చాడు. మాలటాన్ కూడా ఆయనతో వచ్చాడు. ఇద్దరూ ఉపాహారానికి అక్కడే ఉండిపోయారు. మొత్తం 2 గంటలసేపు కాలక్షేపం జరిగింది. ఈఇద్దరు నాయకులూ కలుసుకోవడం ఇదే మొదటిసారి.

జనరల్ లిస్సిమో స్టాలిన్ మాలటాన్ ట్రూమన్ కార్యస్థానానికి వెళ్లారనీ, అక్కడ వీరిద్దరూ, ట్రూమన్, అమెరికా రాజ్యాంగ కార్యదర్శి జేమ్స్ బైరన్స్ మరొక ద్విభాషీ ఒకగంటసేపు చర్చలు సేడు జరిపారనీ బర్లిన్‌లోని రాయిటర్ ప్రత్యేకవిలేఖరి వ్రాశాడు. (2 వ పేజీలో)

మూడు నెలలలోగా జపాన్ పై దండయాత్ర

టోకియోమీద 1500 మిత్రవిమానాలభీషణదాడి

సాన్‌ఫ్రాన్సిస్కో, జులై 17: ప్రపంచంలో గొప్పవైన రెండు నౌకాదళముల నావలు జపాన్ కోస్తాప్రాంతంమీద యథేచ్ఛగా దెబ్బ తీస్తున్న యీ సమయంలో జపాన్ దండయాత్ర మూడునెలలలోనో లేదా యింకా ముందుగానో జరుగునని అధికారరీత్యా యీవాళ సూచింపబడినట్లు రాయిటరు ప్రత్యేకవిలేఖరి తెలుపుచున్నాడు.

టోకియోపై విమానదాడి

బ్రిటిష్ నౌకాబలాలు మొట్టమొదటి పర్యాయం అమెరికా నౌకాబలాలతో కలిసి టోకియో ప్రాంతంమీద భీషణముగా దెబ్బతీసెను. దాదాపు 1500 విమానాలు మిత్రనౌకలనుండి బయల్దేరి టోకియో యందలి లక్ష్యాలను అత్యంత తీవ్రంగా గత 24 గంటలనుండి బాంబుచేశాయి. ఈ విమానాలసంఖ్య 2000 వరకు పెరిగెను. వీటిలో సుమారు 550 గాలికోట విమానాలు పరోక్షనౌకాస్థావరాలపై దాడులు జరిపినవి. బ్రిటిష్ నావలైన "కింగ్ జార్జి" అనే 35000 టన్నుల యుద్ధనావ ఫర్మిడబిల్ అనే 23000 టన్నుల విమానవాహకనావ; న్యూఫౌండులాండు ఫ్లాట్ ప్రిన్సు అనే క్రూయిజర్లు, నాలుగుడిస్ట్రాయర్లు యీ చర్యలలో పాల్గొన్నాయి.

జపాన్ దండయాత్ర సన్నాహాలు

జపాన్ దండయాత్ర సన్నాహాలు ఏరీతిగా నుండుననే విషయమై వైస్ అడ్మిరల్ డేనియల్ బార్బే యీ క్రింది సూచనలను చేశాడు. కొద్దిఫేసను జపానులో నెంపటానికి సన్నాహాలు 30 రోజులలో పూర్తియగునని, కొంత భారీసేనను దింపటానికి 60 రోజులు పట్టునని అత్యంత బ్రహ్మాండమైన సేన గెంపటానికు 90 రోజులనునని అతడన్నాడు. జపాను కోస్తాపై ఒకలక్షసేనను గానిలేదా 20 లక్షల సేనను గాని యిష్టమైన స్థలంలో దింపగలుగుదుమనే విశ్వాసంతనకు కలదనియు అందుకు తగినన్ని మంచి రేవు ప్రదేశాలు జపానులో కలవని కూడా అతడు సూచించాడు. మిత్రదేశాల బలములు రహస్యంగా నుంచుకోటానికి యత్నించకుండా మిత్ర అధికారులు జపాన్‌వారిని ఎదుర్కొనుచున్న కారణమున ఏక్షణంలో సైనాతమకు ముప్పు సంభవింపవచ్చునని జపానువారు అనుకొంటున్నారు.

జపాన్ నావల ముంపు

గత వారాంతమున ఉత్తర జపాను ప్రాంతంలో రెండుగోలులపాటు జరిగిన నౌకా వాహక విమానదాడుల వల్ల కనీసం 140 నావలు ముంచబడినవని అడ్మిరల్ నిమిట్జు ప్రకటన యీ దినం తెలిపింది. వానిలో 71000 టన్నుల బరువుగల 9 చిన్న యుద్ధనావలు కూడా మునిగినవి.

జపాను పరిశ్రమలకు రహస్యా సాహాయ్యాలకు అపార నష్టం కలిగెను. 88 వేల టన్నులు బరువుగల 234 యితర నావలు దెబ్బతిన్నవి.

"సిమ్లాసభ అద్భుత విజయం"

శ్రీ ప్రకాశం పంతులుగారి గాఢవిశ్వాసం

బెజవాడ ఖాదీ ప్రదర్శనోత్సవ సందర్భమున ప్రసంగాలు

బెజవాడ, జులై 17 : "సిమ్లాసభ విఫలమైనదని నేను ఎన్నటికీ వొప్పుకోను. అది బ్రహ్మాండమైన విజయం. కాంగ్రెస్ ప్రతిష్ఠను వెయ్యిరెట్లు ఇనుమడింపజేసినది. అమూల్యమైన గాంధిజీ సలహా, అపూర్వమైన ఆజాద్ నాయకత్వమున్నల్లనే ఇది అంతా సాధ్యమైంది," అంటూ శ్రీ టంగుటూరు ప్రకాశంపంతులుగారు ఆంధ్రఖాదీ గ్రామపరిశ్రమల ప్రదర్శన ప్రారంభోత్సవము జరుపుచూ చెప్పిరి.

ప్రథమమున గాంధిజీ నిర్మాణ కార్యక్రమంలోని 14 అంశముల ప్రాముఖ్యమును వివరించినారు. ఈ పథకం యావత్తూ స్వయంపోషక లక్ష్యంపై ఆధారపడి ఉన్నది. కనుక నేటి క్లిష్ట పరిస్థితులలో దేశం ఈ కార్యక్రమమును సాగించితే చాలా ప్రయోజనం ఉందన్నారు.

బ్రిటిషు సామ్రాజ్యవాదులూ, భారత విద్రోహులూ గత నాలుగు సంవత్సరాల లోనూ కాంగ్రెస్‌ను గురించి చేస్తూన్న దుష్ప్రచారాన్ని సిమ్లాసభ చక్కగా బయట పెట్టిందని ఆంధ్ర కేసరి చెప్పారు. జిన్నాగారి నిర్హేతుకవాదాన్ని వెల్లడిచేసి కాంగ్రెస్ అధ్యక్షులు ఆజాద్ పాకిస్థాన్ పునాదులనే దబ్బకొట్టినారని ప్రకాశంగారు ప్రకటించారు. "అనతి కాలంలోనే భారతదేశానికి స్వాతంత్ర్యం లభిస్తుంది. బ్రిటిషు సామ్రాజ్యం ఇక భారతదేశాన్ని బానిసత్వంలో ఉంచలేదు" అని ఉద్ఘాటిస్తూ ప్రకాశంగారు ప్రసంగాన్ని ముగించినారు.

ప్రదర్శన ప్రారంభోత్సవమునకు అధ్యక్షత వహించిన డాక్టర్ జె. సి. కుమారప్పగారు చరఖా ప్రాధాన్యం గురించీ, ఖద్దరు తత్వంగురించి ప్రసంగించినారు.

కుమారప్ప ప్రసంగం

దీర్ఘోపన్యాసంలో అధ్యక్షులు ఈ క్రింది విషయములను ప్రస్తావించినారు.

"గాంధిగారి అహింసా సిద్ధాంతమునకు స్వదేశీమూల సూత్రం చరఖా రహస్యాలను, స్వాతంత్ర్యానికీ చరఖాకూ గల సంబంధాలు మనలో చాలా మందికి తెలియవు. అర్థంలేనిదని తేలిగ్గా భావిస్తాము. మన దుర్భర దారిద్ర్యం బానిసత్వంవల్లనే ఏర్పడింది. మూడు వ్యాపారంలో బ్రిటిష్‌వారు మనలను బాగా వినియోగపర్చుకుంటూ ఉన్నారు. ఈ విధంగా చరఖాద్వారా మన దారిద్ర్యకారణం. వేరుకే నష్టపోతూ ఉన్నాము.

"ముడిపదార్థాలను ఇక్కడ్నుంచి ఎగుమతి చేయుటవల్ల ఉత్పత్తిదారుడికి స్వల్ప లాభమే గిడుతుంది. వారిగ్రామి కులు మాత్రం విపరీతలాభాలను పొందుతూ ఉన్నారు. అంటే మనం ముడిపదార్థాలను ఎగుమతిచేయుటద్వారా దేశంలో పని దొరికే అవకాశాన్నే ఎగుమతి చేసివేస్తున్నాము. మనదేశంలో లభించగల వస్తుసముదాయము ఇక్కడ ఈ ప్రదర్శనములోనే కనిపించుకూవున్నది. స్వయం సమృద్ధంగా ఉంటమే ఖాదీతత్వం వెన్నెముక. మన అవసరములకు తగ్గట్టు, మన దేశంలో దొరికే సరకు సంబంధించే మనం వ్యవహారం చేయుకలిగిఉంటే అంతవరకు మనం సర్వస్వతంత్రులుమేకదా! విజయులుంచి బానిసదేశం సరుకులు కొంటూఉన్నదంటే మన పరిశ్రమల నిరుత్సాహ పరచడమే గాక మనదేశాన్ని దోచివేయడానికై వారిని ఇక్కడే ఉండమని కోరినట్లవుతుంది. ఈ విధంగా మన దేశదారిద్ర్యాన్ని ఎక్కువ చేసినవాళ్లమవుతాము.

అగ్రరాజ్యాల కుట్ర

"తమకు వీలుగాఉన్న ప్రాంతాల

(2 వ పేజీ చూడుడు)

హిందూదేశ చరిత్రనుండి వెండితెరపై కెక్కిన

జయంత్ దేశాయ్ ప్రొడక్షన్సు

'సమ్రాట్ చంద్రగుప్త'

(డైరెక్షన్ : జయంత్ దేశాయ్)

నటించినది.

ఈశ్వరలాల్, రేణుకాదేవి, ముబారక్, నయాంపల్లి, సూరయ్య మొదలైనవారు.

కృష్ణాపుష్కర మహోత్సవమునకు

గుడ్విల్ పిక్చర్సు కార్పొరేషన్ వారి సముచిత కానుక.

తప్పక చూడవలసిన చిత్రము

17-7-1945 నుండి

బెజవాడ శ్రీ సరస్వతి పిక్చర్ ప్యాలెసు

ప్రకటన

సికింద్రాబాదు, హైదరాబాదు లలో మూ ఆంధ్రదిన, సచిత్ర వార, భారతిమాస పత్రికలను వారి స్వంత బాధ్యతపై అమ్ముటకు మెస్సర్స్. రాఘవన్ అండు కంపెనీ వారిని శ్రీ వి. జి. దిమాల్జీగారి స్థానే మా న్యూస్ వెండర్సుగా ది 16-7-45 నుండి నియమించి నాము.

మే నే జ రు.

గంటల పంచాంగం

పార్థివ సం॥ ఆషాఢ శు॥ దశమి
1945 సం॥ జూలై 19 గురువారం
సు॥ వ తె 4-40 నిజా తె 4-28 వర్జ్యం ఉ 8-8 మొ 9-51 కు.
శు॥ ఏకాదశి జూలై 20 శుక్రవారం
సు॥ ఏకా తె 6-12 అరుణ తె 6-33 వ ఉ 8-41 మొ 10-26 కు.

ఆంధ్రపత్రిక

పార్థివ సం॥ ఆషాఢ శు॥ దశమి
గురువారము

రాష్ట్రమంత్రివర్గములు కూడదు

సిమ్లాసభ ముగిసినది. నాయకులు స్వరాష్ట్రములకు తరలిపోవుచున్నారు. ఇన్నాళ్లు సిమ్లాపై కేంద్రీకరింపబడిన ప్రజాదృష్టి ఇకమీద కాంగ్రెసు ముందు చేయదలచిన కార్యక్రమముపైకి మళ్లుట సహజము. కాంగ్రెసు ఏమిచేయనున్నదిఅని ప్రజలు వితర్కించుటకూడ సహజము.

కాంగ్రెసు తరువాతి కార్యక్రమమేమని, స్వగృహోన్ముఖుడగుచున్న కాంగ్రెసు అధ్యక్షుని ఢిల్లీ స్టేషనులో అడుగగా ఇప్పటికదేమీ ఇంకనూ నిర్ణయము కాలేదనిరి. రాష్ట్రములలో మంత్రివర్గముల నిర్మాణమును గురించి ప్రశ్నింపగా, "కేంద్రమున, ప్రజావిశ్వాసము బడసిన ప్రభుత్వము లేనపుడు, రాష్ట్రములలో, మంత్రివర్గముల నేర్పరుచుట కష్టము"నిరి. "తగిన పరిస్థితులు లేనందున ప్రస్తుతము కాంగ్రెసు రాష్ట్రములలో మంత్రివర్గము లేర్పరచదు." అని పండిత నెహ్రూకూడ లాహోరు పత్రికా విలేఖరులసభలో చెప్పెను.

సిమ్లాసభ భగ్నమైనప్పటికి కూడ కాంగ్రెసు రాష్ట్రములలో మంత్రి పదవులు ఆమోదించవలెనని అభిప్రాయము కల కాంగ్రెసు ప్రముఖులు, అభిమానులు అబ్బాద్, నెహ్రూలు ప్రకటనలను గమనించి తమ అభిప్రాయములను పునర్విమర్శించుకొందురుగాక. రాజకీయ ప్రతిష్టంభనను, సడలించుటకు, బ్రిటిషు ప్రభుత్వము ప్రత్యేక ప్రయత్నము లేమియు చేయకపోయిననూ, కార్యవర్గ సభ్యులను, పదుదల చేసిన మంత్రి పదవులను అమోదించవచ్చునని వారు అభిప్రాయపడిరి. తమ వాదములను బలపరచుటకు గాను సరిహద్దురాష్ట్రములో కాంగ్రెసు మంత్రిపదవులను ఆమోదించలేదా? అని మీరు ప్రశ్నించిరి. కాని సరిహద్దురాష్ట్రపరిస్థితి ప్రత్యేకమని, అది గాంధీగారి రాయబారములు విఫలమైనపిమ్మట జరిగినదని, ముస్లిము లీగు మహమ్మదీయుల ఏకైకసంస్థ అదగుటకు ఎర్పడినదని, గమనించుట అవసరము.

అసలు నిజమునకు, 1939 సం॥ అక్టోబరు 22 వ తేదిన ఏ సూత్రము ననుసరించి కాంగ్రెసు కార్యసంఘము, మంత్రివర్గముల నుపసంహరింప నిర్ణయించినదో, ఆ సూత్రమును మార్చుటకు పరిస్థితులు మారలేదు. యుద్ధాదర్శముల ననుసరించి, భారత దేశమును స్వతంత్రదేశముగా ఎంచి, సాధ్యమైనంతవరకు, ఆ సూత్రమును పరిపాలనావిధానములో అమలు జరుపవలెనని కాంగ్రెసు కోరియుండెను. అలా అమలు జరపని సందర్భములో, కాంగ్రెసు ఆదర్శముల ననుసరించి గాని, కార్యసాధనకు గాని రాష్ట్రములలో మంత్రిపదవులను సాగించి ప్రయోజనము లేదని గ్రహించెను. శాంతి పరిస్థితులలో ఎటులున్ననూ, యుద్ధకాలములో, యావత్పరిపాలనాధికారము, కేంద్రప్రభుత్వపరమై రాష్ట్రీయ స్వాతంత్ర్యము నామమాత్రమగును. ఆ కారణముగ కాంగ్రెసు కేంద్రమున అధికారమునకుపట్టుపట్టినది. "పరిమితముగానున్న స్వాతంత్ర్యముకూడ పోయిన" భారతదేశము సహకార మివ్వజాలదని కాంగ్రెసు కార్యవర్గము అప్పటి తీర్మానములో తెలిపియుండెను. వారు ముచ్చటించిన, "పరిమితమైన స్వాతంత్ర్యము" రాష్ట్ర పరిపాలనను గురించి అనే ఊహించవలసియున్నది. కొన్ని రాష్ట్రములలో మంత్రులు కేంద్రప్రభుత్వ ధాటికి ఏ విధముగ నిలువలేకపోయిరో దేశ మెరిగిన దే. కేంద్రప్రభుత్వ ఆజ్ఞానుసారము అరెస్టు కాబడి నిర్బంధమున నుండుటచేత తన రాష్ట్రములో నున్నప్పటికీ ఆ రాష్ట్ర ప్రధాన మంత్రి ఒక రాజకీయ ఖైదీని జైలులో చూడ వీలులేకపోయెను. వెనుక గాంధీజీ చెప్పినట్లు, కేంద్రప్రభుత్వ యుద్ధ యంత్రములో, రాష్ట్రమంత్రులు పరికరములుగా మారిపోయెదరు.

నేటికిని పరిస్థితి అదే. రాష్ట్రప్రభుత్వములకు, కేంద్రప్రభుత్వమునకు ఏ కాశయము లేనపుడు, రాష్ట్రమంత్రి వర్గములు తలబొగ్గక తప్పదు. కాబట్టి కేంద్రములో ప్రజావిశ్వాసమును బడసిన ప్రభుత్వము లేనపుడు రాష్ట్రములలో, మంత్రివర్గముల నేర్పరుచుట కష్టము"నిరి. "తగిన పరిస్థితులు లేనందున ప్రస్తుతము కాంగ్రెసు రాష్ట్రములలో మంత్రివర్గము లేర్పరచదు." అని పండిత నెహ్రూకూడ లాహోరు పత్రికా విలేఖరులసభలో చెప్పెను.

అసలు వేవెలు ప్రణాళికే వెనుకటి కాంగ్రెసు మరతులను తృప్తిపరచుటలేదు. కాని నెహ్రూలు అలంకార ప్రాయముగా చెప్పినట్లు, సిమ్లాసభ స్వాతంత్ర్యమునకు సింహద్వారముకాకపోయినప్పటికి, "జాలమార్గము" అనుకొనిరి. కాని చివరకు అదికూడ బంధింపబడినది.

అందువల్ల ఈ పరిస్థితులలో అధికారపదవులనుండి దృష్టిమరల్చి కాంగ్రెసు పునర్జీవన కార్యక్రమముపైనే శక్తిని కేంద్రీకరింపవలెను. ఈ మూడేళ్లుగా కలిగిన అనుభవఫలితముగా దానిని దిద్దవలసి యున్నది. త్వరలో ఎన్నికలను కూడ ఎదుర్కొనవలసి యుండును. నెహ్రూ చెప్పినట్లు "సంస్థానిర్మాణము పదునైన ఆయుధము. ప్రస్తుతము చేయవలసినది సంస్థనుక్రమమార్గములోపెట్టుట." సిమ్లాలో కాంగ్రెసు కార్యవర్గము కాంగ్రెసును పునర్జీవింపచేసే విషయమునుగురించి చర్చించుచున్నారని వార్త వచ్చినది. కాని వారి కార్యక్రమము, నిర్ణయములు బహిర్గతము కాలేదు. బహుశః అన్ని రాష్ట్రములవారిని కలుసుకుని, అక్కడి పరిస్థితులను తెలిసికొనే అవకాశము చిక్కనందువల్ల ఏవిధమైన నిర్ణయములను బహిర్గతము చేసి యుండకపోవచ్చును. అంతేకాక కాంగ్రెసు సంఘములు నిషేధములో నున్నవి. ఈ నిషేధలోలగింపును గురించి, రాజకీయ ఖైదీల విడుదలగురించి అబ్బాద్ ప్రభుత్వముతో ఉత్తర ప్రత్యుత్తరములు జరుపుచున్నాడు.

కాని ఈలోపున, ఏపుడున్న కాంగ్రెసు అసెంబ్లీలు, పునర్జీవన కార్యక్రమమును తలపెట్టి తీవ్రముగా సాగింపవచ్చును. గత ఫిబ్రవరిలో ఏలూరునం దేర్పడిన ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు అసెంబ్లీ పెద్ద కార్యక్రమము తయారుచేసి అనేక కమిటీలను నిర్మించినది. కాని వారిదాకవరకు సాధించిన దేమో ప్రజలకు తెలియదు.

దేశభక్తునకు ధన్యవాదాలు

హిందీ ప్రచారసభవారి సన్మానం

చెన్నపురి, జూలై 18. "ఈ దేశభక్తుడే ప్రభవించకపోతే, ఆంధ్రదేశంలో నేడింత మంది దేశభక్తులు ఉదయించేవారు కారు ఈ మాటకు తిరుగులేదు." అని శ్రీ మోటూరి సత్యనారాయణగారు దేశభక్త కొండా వెంకటప్పయ్య పంతులుగారిని దక్షిణ భారత హిందీ ప్రచార సభవారు నిన్న సాయంత్రము సన్మానించిన సందర్భమున చెప్పినారు. మద్రాసు వెంకట రంగయ్య, నేతి సుబ్రహ్మణ్యం, బచ్చు జగన్నాథదాసు, చిత్తూరు రాజగోపాలాచారి, ఎస్. సూర్యప్రకాశం, లెఫ్టినెంటు కర్నల్ శంకర శాస్త్రి మున్నగు వారు సభకు వచ్చారు.

శ్రీ వెంకటప్పయ్య పంతులుగారిని శ్రీ మోటూరి సత్యనారాయణగారు పుష్పమాలాలంకృతులు చేశారు. వచ్చిన అతిథులందరినీ అల్పాహార విందుతోనూ చందన తాంబూలాదులతోనూ సత్కరించారు.

తర్వాత సత్యనారాయణగారి క్రింది సన్మాన పత్రం సమర్పించారు.

సన్మాన పత్రం

స్వతంత్ర సంగ్రామధురా! భీష్మ పితామహా!

తమ ఈ శతాధిక్యేక శుభసమయాన దక్షిణ భారత హిందీప్రచారసభ పక్షమున హృదయపూర్వక సుస్వాగతము నిచ్చుటకును, సన్మానించుటకు మేమెంతో సంతోషించుచున్నాము. మీరు భారతస్వాతంత్ర్య సమరారంభమునుండియు మహారథులని నెగడబడిన. మహానుభావులరు నాటినుండి, నేటివరకూ, దేశసేవావ్రతమే ప్రజలకుగనూ, దేశసేవాదీక్షయే గతిగాను మసుచూ వచ్చినారు. దేశపీడనను ప్రజా శోషణనూ పారతంత్ర్య అన్యాయాన్ని పైలించలేక ఉచ్చైస్వరమున ఇది అంతరించవలెనని ఘీరులై, ఎలుగెత్తి చాటగలిగినారు. ఆంధ్రదేశమందలి ఏ సదుద్యమమునందు గాని, ఏ ప్రజాహిత సంరంభమునందుగాని ఏమరు పాల్గొనలేదు! ఆంధ్రదేశవైతాళికులలో తాము అగ్రేసరులు. సర్వశ్రేష్ఠులు. దేశసేవకులకు తమరే ప్రేరకులు. తమరే ప్రాణము.

అఖిలభారత కాంగ్రెసు సభాపతులై భారత రాజధానిని దక్షిణాపథమునకు తరలించుగలిగిన గౌరవ కిరీటము తమదేకదా! ప్రజలందరూ ఆంగ్లభాషా వ్యామోహపీడితులై యున్న ఆ సమయమున మాతృభాష ఉద్ధరణకు కంకణము కట్టుకొని నిలబడగలిగినారు. దక్షిణావనిని రాష్ట్రభాష ప్రచార ప్రసక్తి వచ్చినంతనే, అందరికన్న ముందంజ వేయజాలినది మీరేకదా! స్వయముగ హిందీభాష నధ్యయించినారు. కాకినాడ కాంగ్రెసు సన్మాన సంఘాధ్యక్షులుగా రాష్ట్రభాషలోనే స్వాగతము చెప్పి, దక్షిణ భారతమున రాష్ట్రభాషా పతాకము నెగురవైచినారు. అంతేకాదు. 1923 సం॥లో దక్షిణా వర్తమున జరిగిన ప్రప్రథమ హిందీప్రచార సమ్మేళనమున కధ్యక్షులై మీరు చూపించిన ఆదర్శమార్గమే నేడు ఫలోన్ముఖమైనది. ఆంధ్రరాష్ట్ర హిందీ ప్రచార సభాధ్యక్షులుగా నేడు తాము హిందీ ప్రచారోద్యమమునందు చూపుచున్న ఉత్సాహము ప్రదర్శించుచున్న దీక్ష హిందీ ప్రచార ఇతిహాసమున అమరత్వమును పొంది, ఆ చంద్రార్కము నిలువగలదు. తమ కృషి ఫలితముగ నేడు ఆంధ్రదేశమునందు గ్రామగ్రామమునకు హిందీ ప్రాకగలిగినది. తమ ఆదర్శములు, తమ మార్గదర్శకత్వమువల్లనే నేడు హిందీ ప్రచారసభ, మహావిశాల వటవృక్షమై దక్షిణాపథమునందునూ శాఖోపశాఖలను చెదజల్లి వేళ్లూనుకొని, సర్వశోభాయమానమై విరాజిల్లుచున్నది.

బరంపురమునుంచి బెల్గాంవరకునూ, కన్యాకుమారినుంచి తెలంగాణము పర్యంతమూ వ్యాపించియున్న ఈ విశాల క్షేత్రమున 1500 ప్రచారకులు, 5 లక్షలమంది విద్యార్థులు, ఉన్నారు. 600 పరీక్షా కేంద్రాలు పనిచేయుచున్నవి. గడచిన 27 సం॥లలో ఈ సభవారు 2 లక్షల విద్యార్థులు పరీక్షలందు ఉత్తీర్ణులైనారు. శీఘ్రమునే పూజ్యులు మహాత్ముని యాజమాన్యమున రజతోత్సవము జరుపుకొన సన్నాహములు చేయుచున్నాము.

తమరు యేధావులు, సేవాపరాయణులు. కర్మయోగులు స్ఫటిక సదృశమైన స్వచ్ఛ హృదయులు. శిశుకోమల హృదయులు. అట్టి మహా ఋషిపుంగవులైన తమ సన్నికట సాన్నిధ్యము లభించిన మా భాగ్యమే భాగ్యము. ఈ విషయమున తమకు మహాత్ముడే దీటువచ్చువాడు. అట్టి మహాత్ములైన తమకు ఆ పరమాత్ముడు చిరాయురారోగ్య సంపదలనిచ్చి గాచుగాల మని సభాసదస్యులమైన మేమనవరతము ప్రార్థన చేయుచున్నాము.

దేశభక్తుని సమాధానం

దేశభక్తుడు ఇట్లు సమాధానము చెప్పిరి - నా యందలి ప్రేమానురాగముల వల్లనే ఈ గుణ కీర్తనము జరిగిన దనుకొందును. ఇందుకు నేను సంపూర్ణ యోగ్యత కలవాడను కాను. రాష్ట్రభాషా ప్రచారావశ్యకతను నే నిపుడు సూచ్చరించుటకి చర్విత చర్వణమే యగును. మనసేత, మన సచివుడు అయిన మహాత్ముని లోభాను వర్తులమగుట వల్లనే నేడు మన మీ సంరంభమున ప్రవేశించి పురోగాములము కాగలిగినాము. ఈ మహాకార్య సందేశక గౌరవము చేవచాసుకే దక్కినది. నేడీ ఉద్యమము, ఆంధ్రదేశమునందు స్త్రీపురుషులలోతోనూ, బాల బాలికలతోనూ నూజీవించి మూల మూలలకు వ్యాపించినది. ఒక్క ఆంధ్రదేశమే నవసేల, తమిళ, కర్నాట, కేరళ ప్రాంతములందును అభ్యుదయ మందినది. ఈ ఉద్యమము ప్రభావయుతమై మహత్తర మార్గమున నడుచుటకు సూత్రధారి సత్యనారాయణే కదా! అతడాంధ్రుడనుట నాకు మరింత సంతోషకారణము. సమర్థుడు, విద్వాంసుడూ అయినవాడు, ఆంధ్రుడైననేమి మరెవడైననేమి, సర్వులకూ పూజనీయుడే. ఇంతవరకు మనము చాలునే ముచ్చటించినాము. దక్షిణాపథమున ఇంటింటా ఈ ఉద్యమము వ్యాప్తిచెంది ప్రతివ్యక్తీ రాష్ట్రభాషను అధ్యయనంచేయుటకే మన విధ్యుక్త ధర్మము. అదే మన పరమావధి. దానిని చేరినాడే మన మనోరథ మీడేరగలదు. మరల మీ కొకసారి ధన్యవాదము లర్పిస్తున్నాను.

శ్రీ ఆర్. డి. మిశ్రాగారి ధన్యవాద వాచకములో సభ ముగిసింది.

రాష్ట్రాల్లో మంత్రివర్గాలు

(1-వ పేజీ తరువాయి),

పోయికపోయేట్లయితే ఇక్కడ్కలూ-హిందువులూ ఒప్పుకోరు. పాకిస్తాన్ అవసరమని లీగు అనేట్లయితే యావత్తు పంజాబులూ, యావత్తు బెంగాలునూ తీసుకోవలెను. ఇందుకు ఏ పంజాబీవాడునూ ఏబెంగాలీవాడునూ ఒప్పుకోడు. ఏమంటే వారందరూ తరతరాలనుండీ ఒక సంప్రదాయానికి సంబంధించినవారు. అందువల్ల దేశాన్ని విభాగించడానికి అంగీకరించరు.

పాకిస్తాన్ నిర్మాణము అనేది దురూహ్యము.

పాకిస్తాన్‌నుగురించి ఇదీ నా అభిప్రాయము. ఈ అభిప్రాయముతో అందరూ ఏకీభవించగలదని నేను ఎవరినీ కర్రతీసుకొని కొట్టి బలవంతము చేయను.

వేవెల్ ప్రభువు స్వతంత్రుడు కాడు

వేవెల్ ప్రభువు నిష్కపటికేనా అని ప్రశ్నించగా జవహర్ పండితుడు ఈ విధముగా జవాబు ఇచ్చినాడు.

"వేవెల్ ప్రభువు నిష్కపటికేమో. చర్చిల్‌కూడా నిష్కపటే. నిష్కపటికేనా అనిప్రశ్న చేయడములో మీఅభిప్రాయము ఏమిటో నాకు తెలియదు లేదు. అయితే అందరూ నిష్కపటులు కాకపోవచ్చును.

వేవెల్ ప్రభువు స్వతంత్రుడు కాడు. బ్రిటిషు రాజ్యాంగ పద్ధతికి ఉపదేష్టలు అనేకమంది. వారిలో ప్రధాన ప్రతికూలురు అయిన సివిలియన్ ఉద్యోగులు- సివర్నరులు - ఇంకా ఇతరులు ఉన్నారు. వీరితోనే కాదు విదేశ వ్యవహారాల సంబంధములోనూ, ప్రపంచ స్థితిగతుల మీదనూ కూడా బ్రిటిషు రాజ్యాంగపద్ధతి ఆధారపడి ఉంది. భారత దేశములో బ్రిటిషు రాజ్యాంగపద్ధతిని అనుసరించేవారు కాసించవచ్చును: రక్షించేవారు కాసించవచ్చును. అటువంటి రాజ్యాంగపద్ధతికి సంబంధించిన బ్రిటిషు వారి ఏజంటు వేవెలు ప్రభువు. బ్రిటిషు ప్రభుత్వమువారి అభిప్రాయాలకు బట్టి ఈ పద్ధతివల్ల చివరకు బ్రిటిషువారికి జయము వస్తూ ఉంటుంది.

కమ్యూనిస్టులకు సంబంధించి ఇదివరకే "కమ్యూనిస్టులను గురించి ఈ మధ్య నేనొక ప్రకటన చేసినారు. ఆ నా అభిప్రాయము మారలేదు. యుద్ధము వచ్చేసరికి కమ్యూనిస్టులు ఇటునుంచి అటు పోయినారు. వారి ప్రవర్తననుంచి వారికి జాతీయవాదులకూ మధ్య ఒక పెద్ద అగాధము ఏర్పడ్డది" అని నెహ్రూ పండితుడు చెప్పినారు.

ఇక కాంగ్రెసు కార్యక్రమము ఏమిటి అని పత్రికా విలేఖరులు ప్రశ్నించినారు. అందుకు సమాధానము.

"ఈనాటి సమస్యలకు అనుగుణముగా కాంగ్రెసును పునర్నిర్మాణము చేయడమే మా ప్రధాన కర్తవ్యము. ప్రభుత్వమువారి రాజకీయ ఖైదీలనందరినీ - పరిహద్దు సంవత్సరాలనుంచి జయిలులోఉన్నవారినికూడా విడుదలచేస్తారని నేను అనుకొంటున్నాను. లాహోరు కుట్రకేసు భయిదీలనుకూడా విడుదలచేయవలెననే నా అభిప్రాయము. చికనీరు ప్రజామండలి తాలూకు ఖైదీలను చాలా బాధపెడుతూ ఉన్నట్లుగా వర్తమానాలు వస్తూ ఉన్నవి. వారివిషయములో బికనీరు అధికారులు దయచూపించవలెనని కోరుతున్నాను.

నెహ్రూ ప్రసంగం

1 వ పేజీ తరువాయి

రులో బ్రిటిష్‌వారూ, భారతీయులూ కలసిఉన్నారు. ఆ భారతీయుల ప్రవర్తనకు మనం సిగ్గుపడుచూ ఉన్నాము. వీరికి ప్రజల యెడ ఎలాంటి నైతిక బాధ్యతా ఉన్నట్లు కన్పించదు.

కులమత సంఘాలకు కాంగ్రెస్‌కూగల తారతమ్యాన్ని ఇలా వివరించినారు.

"కాంగ్రెసు ఇతర కులమతసంఘముల వలెగాక వివిధ సమస్యలను జాతీయ, అంతర్జాతీయ, దృష్ట్యా వెయ్యివిధాల పరిశీలించవలసివున్నది. సమస్యల పరిష్కారం వల్ల కలుగు సాంఘిక ఫలితముల తెలుసుకొని మరీ నిర్ణయానికి రావలసివుంటుంది. కాని ముస్లింలీగు ముస్లింలకుగురించి శిక్కులనుగురించి మాత్రమే ఆలోచించవలసి వుంటుంది. ఈవిధంగా విచారించుటంబే సబబు కాకపోవచ్చును. కాని కాంగ్రెస్ అందర్నీ విచారించాలి. కేవలం భారతీయుల విషయమేగాక సామ్రాజ్య తత్వం కింద నలిగిపోవుచున్న పరాధీన ప్రజలందరి మంచిచెడ్డలను కాంగ్రెస్ విచారించుతూ ఉండాలి.

"కచాబితుగా ఎస్వడో ఈ కులసంఘాలు అంతర్జాతీయ వ్యవహారాలను చర్చిస్తవి. కాని ఆ సంఘాలకు అసలు పరిశీలకులు అవగాహన అవుతాయా అని నాకు సందేహం. కాంగ్రెస్ ఎప్పుడూ ఈ సువిశాల ప్రపంచమును తెలసికుటు ఉంచుకుంటుంది."

ఈ సందర్భంలో పండిట్ నెహ్రూ బర్మా, జావా, సుమత్రా, మలయా, ఇండో-చైనా, ఫిలిప్పీన్స్ ప్రజల భవిష్యత్తును గురించి ప్రసంగించినారు. ఈ దీవుల నుంచి జపాన్‌వారిని తరిమివేసిన తరువాత తిరిగి డచ్, బ్రిటిష్, ఫ్రెంచి, అమెరికన్ సామ్రాజ్యవత్వం స్థానిక ప్రజల నలిపివేయరాదు. కాంగ్రెస్ స్వాతంత్ర్య నిరోధప్రయత్నముల సహింపదు. బర్మా భవిష్యత్తును గురించి అమెరికా తయారుచేసిన శ్వేతపత్రము సనికిమాలినదనీ, అది పరిష్కారం కాదనీ పండిట్ నెహ్రూ చెల్లడించారు.

"పరాధీన ప్రజలందరి పోరాటములో మన పోరాటము ఒక భాగమే అనే విషయమును మనం మరచిపోరాదు." అని హెచ్చరించినారు.

"వెంటనే పరిష్కారము కావలసిన పెద్ద సమస్యలలో యుద్ధరంగమునుంచి వచ్చివేసే సైనికులకు వృత్తి, పని కల్పించడము ఒకటి. పాతకలపు పద్ధతులు నవలంబించే బ్రిటిష్ ప్రభుత్వానికి ఈ సమస్యను పరిష్కరించే సమర్థత లేదు. మారి ఆశయాలను, వారి వాంఛితాలను తెలుసుకొనగల జాతీయప్రభుత్వమే ఈ సమస్యను పరిష్కరింపగలదు. పత్రికలలో అప్పుడప్పుడు ప్రశంసలు కురిపింపవచ్చును గాని, అధికారాలెన్నటికీ ఈ సమస్యను పరిష్కరింపజాలరు."

కాంగ్రెస్ సంఘం పునర్నిర్మాణం గురించి ఇలా చెప్పారు.

"మన సంఘమును క్రమపద్ధతిలో ఉంచడమే తక్షణ కర్తవ్యం. ప్రస్తుతపు కార్యక్రమం. సంఘం మంచి పటుతనైన ఆయుధం. బంగారపు పరుగుపోతే సానబెట్టి తిరిగి పరుగుగా ఉండేటట్లు చేయాలి".

పంజాబు కాంగ్రెస్ చిలికలను తీవ్రముగా విమర్శిస్తూ అన్ని విధేయులనూ నలిపి కలసిగట్టుగా పనిచేయవలసిందని రాష్ట్ర కాంగ్రెస్‌వారులకు సలహా ఇచ్చినారు. విచ్ఛిన్నతకు కారణీభవించేవారందర్నీ సంఘం నుంచి ఉచ్చిపాలుచేయుచు హెచ్చరించినారు.

రాజకీయ నిర్బంధితుల గురించి మాట్లాడుతూ త్వరలోనే విడుదల కావచ్చునని చెప్పినారు. లాహోర్ కుట్రకేసు ఖైదీలను గురించి మాట్లాడుతూ వీరు 17 సంవత్సరాలుగా జెయిల్లో ఉన్నారనీ, ఇంకా కొందరు సంయుక్తరాష్ట్ర కారాగారాలలో ఉన్నారనీ, వీరందర్నీ పంజాబు ప్రభుత్వం త్వరలో విడుదల చేస్తుందని తాము ఆశిస్తూ ఉన్నామని చెప్పినారు.

సాష్టాంగాల నిరసన

సిమ్లాలో నేను వెళుతూ ఉండగా నాకు సాష్టాంగపడడానికి ఒకరు వచ్చినారు. అట్లా జరగకుండా వడుపుతో తప్పించుకొన్నాను. రాజకీయాలలో ఇది కేవలము అనాగరకము. దాస్యచిహ్నము. పయిగా ఇది చాలా అపాయకరమయిన అభ్యాసము. ఇది స్వాతంత్ర్య లక్ష్యానికి కేవలము విరుద్ధము. భారత దేశములో స్త్రీపురుషులందరూ ఈ ఆచారాన్ని మానివేయవలెను. వంగివంగి నమస్కారాలు పెట్టడము పోవలెను. అదిమన హుందాకు తగిందికాదు. చాతిబిరుచుకొని రల ఎత్తుకొని తిరగవలెను. వంగి సలాములు చేసేరోజులు పోయినవి. యోగుల లక్షణాలు అలవర్చుకోవలెను. కలసిపోయేటప్పుడు అందరూ కలసి అడుగువేయ వలెను. చూడ ముచ్చటగా ఉంటుంది."

సభలలో ప్రవర్తన

మహాజన సమ్మర్దము అయిన సభలలో ప్రవర్తననుగురించి ఈ విధగానెప్పినాడు.

ఆదరా బాదరాదనవద్దు. ఇతరులను ఆజ్ఞాపించితి కమకపెట్టి తాము తికమక పడకూడదు. నెట్టుకొనిగానీ తోసుకొనిగానీ రావద్దు. మీరు స్వాగతము చెప్పే మనిషి చుట్టూ గుమికూడవద్దు. ఇందువల్ల ఏమీ ప్రయోజనము ఉండదు. పొగరు పోతుతనము వద్దు."

సభలో ఉపన్యాసకుడు మాట్లాడుతూ ఉండగా నినాదాలు చేయవద్దు. నినాదాలు ఎప్పుడూ గంభీరముగానూ మనోహరముగానూ ఉండవలెను. చెవులు గింగిర్లెత్తేటట్లు అరిచి ప్రయోజనము లేదు.

లాహోరులో సంగీత విద్వాంసులు చాలామంది ఉన్నారు. నినాదాలు ఏవిధముగా చేస్తే మనోహరముగా ఉంటాయో వారి దగ్గర నేర్చుకోండి. ఏది ఏమయినప్పటికి ఆక్రందనము చేసి తలనొప్పి మాత్రము తెప్పించవద్దు" అని చెప్పి సభికులకు జవాహర్ పండితుడు నవ్వించినాడు.

డాక్టర్ ఖాన్ సాహెబ్ ప్రసంగిస్తూ స్వాతంత్ర్య పోరాటములో బ్రిటిష్ ప్రభుత్వాన్ని తొలగించి ప్రజాప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి హిందువులు, మహమ్మదీయులు. సిక్కులు అందరూ కలసి పని చేయాలన్నారు. పిరికిపందలు పనికిరారనీ, స్వాతంత్ర్య పోరాటంలో కావలసింది కార్యదీక్ష, ధైర్యం అనీ చెప్పినారు.

సరిహద్దు రాష్ట్ర ప్రయాణము

కాశ్మీరమునుంచి తిరిగి వచ్చేటప్పుడు జవాహర్ సరిహద్దు రాష్ట్రము వెళ్లి మిత్రులను సందర్శించ దలచినాడు. ఈ తన ప్రయాణము అయిదవది అవుతుంది.

నాయకత్రయ సమావేశం

(1-వ పేజీ తరువాయి)

చర్చిల్ అమెరికా యుద్ధకార్యదర్శి హెన్రీ స్టిమ్సన్‌తో కలిసి ఉపాహారం ఆరగించాడు.

నిన్నరాత్రి చర్చిల్ అమెరికా సైనిక సర్వాధిపతి జార్జి మార్షల్‌ను భోజనానికి పిల్చాడు. భోజనానంతరం ఒకగంటసేపు చాలాసేపు మాట్లాడాడు.

నాయకత్రయ సమావేశం జరిగినంతోటికి పత్రికలవారు, రారాదని, మినిటరీవారే విషయాలను తెలుపుగుంటారనీ మొదట నిషేధం పెట్టారు.

దానివిూద పత్రికలవారు చాలా ఆందోళన చేశారు.

'న్యూస్ క్రానికల్' పత్రిక ఇవ్వాళ పొద్దున ఇట్లా వ్రాసింది 'ఏ విషయాలను చర్చిస్తారన్న అంశాలను మాచాయగానైనా ప్రపంచానికి తెలియకుండా దాయడం ఎందుకూ? ఆశాసందేశం కొరకు ఎదురు చూస్తున్న క్షుధార్త ప్రపంచానికి, ప్రతినిధుల కోసం సమకూర్చిన వినోదవిలాసాలకు సంబంధించిన వార్తలు కావు కావలసింది.

పాట్స్‌డామ్ సమావేశం ఆధునిక చరిత్రలో ఒక గొప్పమార్పును తీసుకురావలసివుంది. సృష్ట్యాత్మక, నిర్మాణాత్మక శక్తుల నన్నింటినీ ఒక స్వతంత్ర ప్రపంచంలో సంఘటింపవలసి వుంది. మరి ఇవంతా ఎవ్వరికీ తెలియకుండా, చాటున ఎట్లా సాధిస్తామూ? యావత్తు ప్రజల భవిష్యత్తును సంబంధించిన ఎన్నో నిర్ణయాలు జరుగవలసి ఉన్నాయి. వానిని రహస్యంగా చేయడానికి వీలు లేదు. సలుసు, మరింతజెలుసు, కావాలి.

పత్రికలవారి ఆందోళన ఫలితంగా. సమావేశం జరిగేటోటికి పత్రికలవారు రారాదన్న నిషేధం రద్దయింది.

అగ్రరాజ్య త్రయనాయకులు ముగ్గురు అక్కడ సాట్స్‌డామ్‌లో పెద్ద గుండ్రని బల్లచుట్టూరా కూర్చొని మాట్లాడుకొంటున్నారన్నవార్త వాషింగ్టన్‌లో ఎన్నో పరంపరలు వ్యాపించాయి. జపాన్‌వారి నెమరతు లొంగుబాటు విషయమై ఆలోచిస్తూ ఉండిఉంటారనీ, రష్యా జపాన్‌పై యుద్ధం ప్రకటించే విషయమై యోచిస్తూఉంటారనీ, అసలు జపాన్ లొంగుబాటుకు అంగీకరిస్తూ వ్రాసిన ఉత్తరం స్టాలిన్ టేబులు దగ్గర ఉండిఉంటుందనీ, ఆయన మధ్యలో కలగజేసుకొని ఇట్లా మనుషులకు అంతూపంతూ లేకుండా ఉంది.

లార్డ్ వేవెల్ రాజీనామా ఇస్తాడా?

లండన్‌వర్గాల భావన

(గ్లోబ్ ఏజెన్సీ)

లండన్, జూలై 15: సిమ్లా సమావేశం విఫలమైంది కాబట్టి, ఇక వేవెల్ కార్యక్రమ మేమిటి? ఈ ప్రశ్న, ప్రశ్నతోపాటు సమాధానంకూడా ఇక్కడ విపస్తున్నవి. సిమ్లాసభ భగ్నంకావడంవల్ల ఇక్కడి రాజకీయవర్గాలకు తీవ్రమైన ఆశాభంగమే కలిగింది. లార్డు వేవెల్ వైస్రాయి పదవికి రాజీనామా ఇవ్వాలని ఉద్దేశిస్తుండవచ్చునని కొన్నివర్గాలలో సూచనప్రాయంగా తెలుస్తున్నది.

సిమ్లా సమావేశం భగ్నం కావడానికి బాధ్యత తనదేనని లార్డు వేవెల్ అన్నాడు. వైస్రాయి పదవిలో వున్న తానే ఇలా అనడం వేవెల్ ప్రత్యేకతను తెలుపుకున్నదని ఇక్కడ కొందరంటున్నారు.

త్వరలో రాజీనామా ఇవ్వబోతున్న సూచనలు వైస్రాయి ప్రకటనలో పొడగట్టుతున్నట్లు కొంతమంది అంటున్నారని "సండేఎక్స్‌ప్రెస్" రాజకీయ వ్యాఖ్యాత మారిస్ జెబ్ ప్రకటన.

రాజీనామా ఇవ్వాలనే ఉద్దేశమే తనకు వున్నట్లయితే, బాధ్యతాయుత వర్గాలవారు అతడే వైస్రాయిగావుండడం అవసరమని పట్టుపడతారనే విషయం వేవెల్ గమనించడం మంచిది.

విశాల దృక్పథమూ, సునిశిత అంతర్దృష్టీ, ఇతరులలో విశ్వాసం కలిగించగల చాకచక్యమూ వేవెల్‌కు వున్నవి. ఇన్ని ఉత్తమ లక్షణాలుకల వ్యక్తి ఈ సమయంలో వైస్రాయిగా వుండడం ఎంతో అవసరం." అని ఇదేవ్రాస్తున్నాడు.

ప్రతిష్టంభనా పరిష్కారానికి కొత్త ప్రయత్నం?

లండన్, జూలై 17. ప్రస్తుత రాజకీయ ప్రతిష్టంభనను సిమ్లా సంభాషణల ఫలితంగా కొత్తపద్ధతిలో పరిష్కరించడానికి మరొకప్రయత్నం జరుగగల్గునని ఇక్కడి రాజకీయవర్గాలవారు అభిప్రాయ పడుచున్నారు.

బ్రిటిషు ఎన్నికలఫలితం తేలేవరకూ పరిస్థితి ఇలాగే ఘంటుందని, ఫలితంతేలిన మీదట కొత్తప్రయత్నం విషయమైకొత్త బ్రిటిషు ప్రభుత్వంతో సంప్రతింపులు ప్రారంభం కావచ్చునని "గ్లోబ్" రాజకీయ విలేఖరి తెలియజేస్తున్నాడు.

భారతనాయకులు సైగ్లయంచి బయ

కడుపునొప్పి

నీవటుల చిక్కువడితివా?

కడుపునొప్పి బాధనుండి విముక్తుడవు గమ్ము. ఎడతెగని అజీర్ణమును సహించి కడుపులో పుండు ఏర్పడువరకు ఆలసింపవలదు. ఇందుకై

మెక్లీన్ బ్రాండ్ స్టమకపౌడర్

నీకు ముఖ్యావసరము

ఈ అమోఘమైన ఔషధము కడుపు సంబంధమైన జబ్బులను కడుర్చుటలో అద్భుతమైనది. అధిక ఆమ్లమును తగ్గించును. లోపలి పుండుచే నుంటజెట్టెడు ఉపరిభాగములను సంరక్షించుటకై, మీద ఒకపొరను ఏర్పాటు చేయును. బాధ నుపశమింపచేసి, పిత్తమును పారద్రోలి, జబ్బు నివారణచేయును. తదుపరి సుఖానుభవము చెప్ప నలవికాదు. నీవు తీసుకొను ప్రతి ఆహారము సంతోషకరముగ నుండుటయే గాక, నీకు మేలొనర్చును తక్షణమే మెక్లీన్ బ్రాండ్ స్టమక్ పౌడర్‌ను సంపాదించుము.

హెచ్చరిక!

చౌకరకపు మందులను కొనకుడు. ప్రతి ప్యాకెట్టు మీద నుండు గ్రీన్ హార్స్ యన్నూ, అలెక్స్ సి. మెక్లీన్ యొక్క సంతకమును గమనించుడు.

PREPARED ACCORDING TO A SPECIALLY SELECTED FORMULA
MACLEAN Brand Stomach Powder
Alex C. Maclean

పుట్టు గ్రుడ్డికి తప్ప

సిల్వర్ ఐడ్రాప్సు (రిజిస్టర్డు)

అన్నిరకముల కంటిజబ్బులకును అద్భుతమగు మందు. కండ్లకలక, మెయోషియా కంటిలోపువ్వు, కరాటిటిస్, దద్దురము, మెద్యులా, పర్సులెంట్ మొదలైన వాటినన్నిటిని నూటికి నూరు నయముచేయును. సాధారణ పటుత్వము గలది. చిన్నది రు. 2/4-లు, పెద్దది రు. 4/-. ప్రత్యేక పటుత్వముకలది రు. 10/-. పోస్టేజి అదనము. ప్రతిచోటను ఏజంట్లుకావలెను.

సోల్ డిస్ట్రిబ్యూటర్లు : 2 (2-57)

J. GRANDSON & CO., (A. P.)
Head Office:—Amritsar,

టెండరులు

ఆంధ్ర యూనివర్సిటీ, గుంటూరు

నియమించిన తేది మొదలు ఒక సంవత్సరమువరకు యూనివర్సిటీశాలూపసాధారణ అవ్యవహారములను చేయుటకు, నిర్ణీత ఫారములో, 1945-వ సం॥ ఆగస్టు 15-వ తేది మధ్యాహ్నం 12 గంటలవరకు, గుంటూరు, ఆంధ్ర యూనివర్సిటీ రిజిస్ట్రారు గారిచే టెండర్లు తీసుకొనబడును. ఫారము కాపీకి, యితర వివరములకు రిజిస్ట్రారుగారికి వ్రాసికొనుడు.

అమ్మకము

భీమవరం తాలూకా శృంగవృక్షంలో పనిచేయుచున్న రామకృష్ణా రైసు మిల్ పూర్తిసామాను, షెడ్డుతోసహా అమ్మివేయబడును.

2. చేతి పేపరు క్లేజింగ మిషన్ డెమ్మీ సైజు నుంచి ఆర్డరులో యున్నది అమ్మివేయబడును. వివరములకు :

జే. జానకిరామరాజు,
గిరరావుపేట, భీమవరం.

కావలెను

గుడివాడ తాలూకా యలకుర్రు గ్రామములోనున్న శ్యామలా హైయర్ ఎలిమెంటరీ పాఠశాలలో యిద్దరు సెకండరీ గ్రేడుఉపాధ్యాయులు కావలెను. జీతము నెలకి ఎలవెన్సులతోసహా రు.30/- ఉచిత వసతి గృహము. వలయువారు, మేనేజరు వేర వెంటనే దరఖాస్తులు పంపవలెను.

కావలెను

మా వ్యవసాయకపరికరములు, కత్తులు మొదలైన సామానులకు ఆంధ్రజిల్లాలలో యేజంట్లుగా పనిచేయుటకు, వ్యాపారసంస్థలు, వర్తకులుకావలెను.

THE METAL INDUSTRIES, Ltd.
SHORANUR
(Malabar.)

బెజవాడ పుష్కరము ప్రదర్శనశాలలో దొరుకును



ఎక్కువ సరుకు కావలసినవారు ఈ దినపత్రికలో చదువగలరు.

గలియకోట్ వాల అండ్ కంపెనీ,
యెండూరు వీరయ్యవీధి, బెజవాడ.

Twines & Threads for all purposes

గృహిణులు, చుట్టువరవారు, గుర్రం తీసుబడేయువారు, మొదలైన వారందరు కట్టుదారంమీద, తోడవనివాళ్ల ట్వయినులమీద, గాలిపటం ట్వయినులమీద, గోల్డు మెడల్ ట్వయినులమీద కోహినూర్ చీటివున్నట్లయితే, అది ఆదారాల నాణ్యతకు, బలానికి, చాలకాలం మనటానికి పూచీయని తెలుసుకొందురు. కోహినూర్ రకం దారాలనే అడిగి కొనుక్కుంటే మిక్కిలి లాభకరం.



Kohinoor
SEWING THREADS & TWINES

Enquiries to:-
NAHALCHAND LALOOCHAND
Baria Building, Pydhonie, BOMBAY.
Sadar Bazar, Delhi; Bazar Bikanarian, Amritsar; Buranpuri Bhagol, Surat.
Distributors for Mysore State:
Himatlal Laxmichand & Co., Kumbhar Peth, Bangalore.

సంపాదక లేఖలు

స్కూల్ ఫైనల్ తెలుగు టెక్స్టు

మదనపల్లినుంచి విద్యార్థి కె. సుబ్బరామప్పగారు ఇలా వ్రాస్తున్నారు.

స్కూల్ ఫైనల్ క్లాసుకు అన్నిపాఠ్యపుస్తకాలు వచ్చినను తెలుగు టెక్స్టు ఈవరకు రాలేదు. పాఠశాలను తెరచి నెల కావచ్చుచున్నది. ఇంకను పాఠములు మొదలుపెట్టనిచో ముమ్మందు చిక్కుపడవలసివచ్చును.

వి. యస్. వేంకట నారాయణగారు నెల్లూరునుంచి ఇలా వ్రాస్తున్నారు.

యూనివర్శిటీవారే ప్రతిస్కూలునకును హెడ్మాష్టరుద్వారా స్కూల్ ఫైనల్ తెలుగు పుస్తకములను అందజేసెదరని లెలిపియుండిరి. జూలై నెలలో సగముదాటినది. అయినను ఈ పుస్తకములు నెలునులోనికి రాలేదు. ఇందువలన సకాలమునకు చేయవలసిన పాఠములను ముగింప వీలుగాదు. కావున తెలుగుపుస్తకమునందియు ఇంగ్లీషుపుస్తకమునందియు ఒకటిగాని లేన రెండుగాని పాఠములను తగ్గించుట మంచిది. ఎస్. ఎస్. ఎల్. సి. బోర్డువారు ఈ విషయమును గమనించి తగిన ఉత్తరువులను ప్రసాదించెదరుగాకయని ప్రార్థించుచున్నాను. ఇక మీదట ఇంతకుముందు సంవత్సరములలో వలెనే పుస్తకముల పంపకమునకు ఏజెంట్లను నియమించి అమ్మకము చేయించెదరుగాక.

భారత క్రైస్తవులకు విజ్ఞప్తి

డాక్టర్ ఎడ్వర్డు మున్నంగి గారు కర్నూలుజిల్లా బేతంచార్లపేట నుంచి ఇలా వ్రాస్తున్నారు.

ఈ మధ్యలో రాజప్రతినిధి ప్రతిష్టంభన పరిష్కారము నిమిత్తము ఇంగ్లాండు వెళ్లి భారతదేశ వ్యవహారములు ఆయా అధికారులతో ముచ్చటించి తన బ్రాడ్ కాస్టు ప్రసంగముద్వారా ఆయాసర్వప్రతినిధుల సిమ్లాసమావేశమునకు ఆహ్వానించెను. అందు బాబాపు అన్నివర్గములవారికి స్థానముండెనుగాని భారత క్రైస్తవులకు మాత్రము ప్రతినిధి స్థానము లేకపోయెను.

ముస్లిములువారేమి, హరిజనప్రతినిధులేమి, లిబరల్ పార్టీవారేమి, సిక్కు నాయకులేమి తమతమకు స్థానములు దొరకినవని బంకులుతట్టి నట్టుండికి కాని లోకపూజితుడును, తన యావచ్ఛక్తి, సంపద భారతమాతకు ధారపోసిన ఒక జవహర్లాలు మాత్రము ఇండియాలోని వర్గాలలో సంఖ్యాబలం దృష్ట్యా మూడవవారైన క్రైస్తవులకు ప్రాతినిధ్యం లేకపోవడము అన్యాయమని చాటిరి. జవహర్లాలు కాంగ్రెసుకొక జీవనిధి. ఇట్టివానినోట ఈ పలుకులు రావటం కాంగ్రెసుకు క్రైస్తవులయెడల కల అభిమానమే కదా?

భారత క్రైస్తవులలో అనేకులకు మేము దొరలము- దొరలమతస్థులము మాకు ప్రాతినిధ్యమేల అను నష్టిధ్రమ కలదు. అట్టిభ్రమ కలుగుటకు అలివేకమో అంగీకారమో మనలమన మే పరీక్షించుకొననగును. ఇట్టిభ్రమకలుగుటకు పాదిరీ దొరతనము ఇంకొకటై పుసుండి అణచివేయుట కారణమని నేచెప్పకయే గ్రహించగలరు.

గాన భారతక్రైస్తవులారా పరరాజ్యాధికారము- పాదరీల మఠాధికారమను రెండు కాడిలక్రింద మనము కృంగుచున్నామని యెరిగి, వీటినుండి విముక్తి పొందవలయునంటే కాంగ్రెసే మన ఆశ్రయము- దాని యాజమాన్యక్రింద మన హక్కుల సంపాదించ యత్నింతుముగాక.

'నూ - నెయ్యి'

ఇంగ్లీషులో "బిటిబుల్ ఫ్రాడక్టఫు" అనే శబ్దాన్ని మన తెలుగుభాషలో "దుంప నెయ్యి-గడ్డినెయ్యి- చెట్టునెయ్యి-వనస్పతినెయ్యి-డాల్డానెయ్యి" అని ఎవరి చిత్తము వచ్చినట్లు వారు అంటున్నారు. పత్రికలలోనూ వ్రాస్తున్నారు. అసలు ఈ నెయ్యిని ఏ నూనెలోనుంచి అయినా తయారుచేయవచ్చును. నూనెను పుడిచేసి వాసన తీసివేసి జలసంయోగము చేస్తే ఈ నెయ్యి తయారు అవుతుంది. పత్తి విత్తులనుంచి-వేరుసెనగనుంచి నువ్వులనుంచి - కొబ్బరినుంచి ఏది సాధ్యమైతే దానినుంచి మంచుగా నూనెతీసి బాంబ్లోనుంచినెయ్యి తయారుచేస్తారు. కాబట్టి యింతవరకూ విపరీతార్థము స్ఫురిస్తున్న శబ్దాలకు మారుగా దీనికి "నూనెనెయ్యి"అని పేరుపెడితే బాగుంటుందని నా అభిప్రాయము.

ఒ కా నో కరు

(నూనెయ్యి అని ఏకపదంగా వాడవచ్చును.)

వెనిగిళ్లవారిపాలెం

వెనిగిళ్లవారిపాలెం (గుంటూరు. జి) యువజన కాంగ్రెసు 10 వ ఏర్పాటైనది. వెనిగళ్ల నారాయణ చౌదరిగారు అధ్యక్షులుగను, మైనేని శంకరలాల్ చౌదరిగారు కార్యదర్శిగను మరి నిరు సభ్యులగు ఎన్నిక అయినారు.

ఏరుకుల విద్యార్థుల వసతిగృహము

నిధి వసూలుకు కమిటీ ఏర్పాటు చేయబడెను

ఆంధ్రరాష్ట్ర ఏరుకలసంఘ కార్యదర్శి శ్రీయుత రామేశ్వరం నాగయ్యగారు ఈ క్రింది ప్రకటన గావించుచున్నారు. "ఏరుకల బాలబాలికల విద్యాభివృద్ధి నిమిత్తము హాస్టల్ ఏర్పాటుకుగాను పదివేలరూపాయల నిధిని ప్రోగుచేయుటకు ఆంధ్రరాష్ట్ర ఏరుకుల మహాసభ నిర్ణయం ప్రకారం ఈ క్రింది 15 మంది అభిమానులతో ఒక ఉపసంఘము ఏర్పాటు చేయబడెను. 1 శ్రీ రాజా రంగయ్యప్పా రావు బహద్దూర్ ఎం. ఏ. (వుయ్యూరు కుమారరాజావారు) 2 జై. మాధవాచార్యులు గారు, 3 శ్రీ వెన్నెలగంటి రాఘవయ్యగారు, నెల్లూరు. అధ్యక్షులు 4 శ్రీరామచాలకొండయ్యగారు, 5 రావుబహద్దూర్ లెల్లాకుల బాలయ్యశ్రేష్ఠిగారు, గుంటూరు. 6 ఊటుకూరి ఉపేంద్ర సన్యాసిగారు (కోశాధికారి) 7 లేపాల బుచ్చి రామశేషయ్య శ్రేష్ఠిగారు, 8 చిర్రావూరి బ్రహ్మసందాచార్యులుగారు, 9 రామేశ్వరం నాగయ్యగారు, 10 డి. హనుమంతరావుగారు, 11 పి. సత్యనారాయణగారు, 12 కంపా పున్నయ్యగారు, 13 బచ్చు పురుషోత్తంగారు, 14 యం. వి. డి. దత్తంగారు, 15 యం. ఆనందంగారు.

తృతీయ ఆంధ్రరాష్ట్ర ఏరుకల మహాసభ

ఈ నెల 22 వ తేదీ ఆదివారం సాయంకాలము రామనగరులో నెల్లూరి వాస్తవ్యులు శ్రీయుత వెన్నెలగంటి రాఘవయ్యపంతులుగారి అధ్యక్షతన తృతీయ ఆంధ్రరాష్ట్ర ఏరుకల మహాసభ రామనగరులో జరుగునని యు పత్తెనపల్లి వాస్తవ్యులు శ్రీయుత బాలిశాల గోపాలకృష్ణయ్యగారు సభోపక్రమణము గావించెదరనియు గాన ఆంధ్రదేశములోని ఏరుకల వారందరువచ్చి సభను జయప్రదము గావించుటకు తోడ్పడుమని కోరుచూ నేడు ఆహ్వాన సంఘ కార్యదర్శి శ్రీయుత రామేశ్వరం నాగయ్యగారు ఒక పత్రికా ప్రకటన గావించిరి.

సి. ఎస్. ఎస్. రాజుకువిందు

జంషెడ్పూర్ జులయి 14 : తాతా కంపెనీ సవర్ ఇంజనీరు సి. ఎస్. ఎస్. రాజుగారికి భారత ప్రభుత్వ డెప్యూటీ పరిశ్రమల సలహాదారు ఉద్యోగంవచ్చినందుకు కెంపెడ్పూర్ ఆంధ్రులు జులై 18వ తేదీన ఉపాహారవిందుచేశారు. ఈ సందర్భంలో రాజుగారి గుణగణాలనుగూర్చి ఓ. ఎస్. రావు గారు సింహ. ఎ. ఆనంద రావుగారలు పొగడ్తారు. శ్రీ రాజుగారు ఉచితరీతిని ప్రత్యుత్తరించారు.

(ఓ. వి.)

హిందీ ప్రచారం

ఆంధ్రరాష్ట్ర హిందీ ప్రచారసంఘ కార్యవర్గం బెజవాడలో కొమాండూరి శేషకోపాచార్యులుగారి అధ్యక్షతన సమావేశమైనది. ఆరిశెట్టి రాఘవేంద్రరావుగారు ప్రిన్సిపాల్‌గా కడపజిల్లా కసనూరులో ఆగస్టు 8 నుంచిన్నీ, పండితరామానందశర్మగారు ప్రిన్సిపాల్‌గా బెజవాడలో ఆగస్టు 25 నుంచిన్నీ హిందీ విద్యాలయములు ప్రారంభించుటకు తీర్మానించారు. కార్యాలయ వ్యవస్థాపకునిగ నేపల్లి సీతారామయ్యగారిని నియమించారు.

మద్రాస్ శాసనసభ సభ్యులు

రాయలసీమవర్గ సమావేశం

నంతకల్లు, జూలై 16: మద్రాసు రాష్ట్ర శాసనసభల రాయలసీమ ప్రతినిధుల సమావేశము 14 వ తేది అనంతపురము జిల్లాబోర్డు మాజీ అధ్యక్షులు శ్రీ ఏ. రాయప్పగారి గృహమున జరిగినది. శ్రీ కె. కోటిరెడ్డిగారు, ఆనంతాచారిగారు, శ్రీ సీతారామరెడ్డిగారు, రామకృష్ణరెడ్డిగారు, వరదాచారిగారు, రామకృష్ణరాజుగారు, శ్రీమతి లక్ష్మీదేవిగారు, ఏడుగురు సభ్యులకలిసి పుంగుకు రాయలసీమ అభివృద్ధికొరకు, మిలకర్చులు జేయుటయు, పారిశ్రామికమైన పనులు నిర్మించుటకు మార్గములు, అను విషయములను ఆలోచించినారని తెలియుచున్నది.

పెళ్లిళ్లు

శ్రీమతి సరోజమ్మకును శ్రీ ఎస్. కృష్ణస్వామి రావుకును; శ్రీమతి రమణమ్మకును శ్రీ వెంకటరమణరావుకును 11 న చిత్తూరులో వివాహమైనది. వధువు లిద్దరును చిత్తూరు మ్యూనిసిపల్ వైస్ఛైర్మన్ టి. యస్. కృష్ణస్వామిగారి కుమార్తెలు.

సెంట్రలు బ్యాంకు

సెంట్రలుబ్యాంకు ఆఫ్ ఇండియా లిమిటెడు వారికి గత ఆర్థసంవత్సరంలో నికరాదాయం రూ 60,84,444. లాభాలు నూటికి 10 చొ॥న యిస్తారు. షేరుదారులకు బోనసు 0-4-0 చొ॥న ఒసంగెదరు. రూ 45,77,210 మిగులును.

ఏలూరు బజారు దొమ్మి కేసు

మరి ముగ్గురి అరెస్టు

ఏలూరు, జూలై 16 : జూలై 5 వ ఏలూరు కూరగాయల బజారులో జరిగిన దొమ్మిసందర్భంలో పోలీసువారు మధ్యాహ్నపు హనుమంతరావు, కట్టేని కేశవరావు, వడ్డాది సూర్యనారాయణ అను మరి ముగ్గురు కమ్యూనిస్టులను అరెస్టు చేశారు. వీరితో మొత్తం 24 గురిని అరెస్టు చేశారు. ఇదివరలో అరెస్టుచేయబడినవారిలో 23 స్థిరిని, స్థానిక సబుజెయిలులో స్థలం చాలనందున చింతలపూడి, తాడేపల్లిగూడెం సబుజెయిళ్ళకు ట్రాన్సఫరు చేశారు. (స్వ. వి.)

చీరాల

ఒండిపట్టాలు దొంగ మార్కెట్టులో అమ్ముకొనుచున్నారు మాకు గోరకడం లేదని కొందరు, చీరాల డిప్యూటీ తహశీల్దారుగారికి రిపోర్టుచేయగా వారు ఈ 14 న ఈవూరి ఇనపకొట్లు అన్నీ తనిఖీ చేసిరి. కాని ఏపట్టాలు కనబడలేదు.

శ్రీ అయ్యగారి సోమేశ్వర రావు వీణ కచేరి

చెన్నపురి, జూలై 17 : విజయనగరం వాస్తవ్యులు శ్రీ అయ్యగారి సోమేశ్వర రావుగారు నిన్న సాయంత్రం చెన్నపురి ఆంధ్ర మహాసభలో రెండు గంటల సేపు మనోజ్ఞంగా వీణాగానం చేశాడు.

శ్రీ పి. వి. ఆర్, శర్మగారు వైణికులను పరిచయ కరుకచేశాడు. కార్యదర్శి శ్రీ ఎం. రామానుజరావు నాయుడు గారు స్వాగతం చెప్పాడు. శ్రీ చల్లా సత్యనారాయణగారు వైణికులను సభవారి తరపున పుష్పమాలలతోనూ, కొంత ద్రవ్యముతోనూ సన్మానించారు. శ్రీ బి. వెంకటశేషయ్యగారు వైణికులకు ధన్యవాదాలు చెప్పారు.

మదరాసులో బండ్లను హెచ్చించాలి

మదరాసు, జూలై 17 మదరాసులో ప్రస్తుతం నడుస్తున్న బస్సులు, ట్రాము బండ్లు యితర రాకపోకల సౌకర్యాలు పట్నంలో యిపుడుగల జనాభాకు ఏ మాత్రం చాలడంలేదని జానసంఖ్య చాలా పెంచాలనీ ప్రభుత్వమును కోరునట్టి తీర్మానమును ఆలోచించుటకు మద్రాసు కార్పొరేషను ప్రత్యేకసభ జరుపమని కొందరు సభ్యులు మేయరుకు విన్నపం అందజేసియున్నారు.

[అజాగ్రత్తగా ఆడినమాటలు ఎంత అమాయకమైనప్పటికీ శత్రువునకు ఎట్లు సహాయపడునో తెలుపుటకు, ఈ ప్రకటనచేయబడినది.]

AAA 148



...రైలునిండుగా యుద్ధోపకరణములు మరియు సప్లైలు... ఏదో ఒక మహత్తర కార్యము జరుగనున్నదను సమాచారము అతిరహస్యముగా వార్తా పత్రికలో చదువగలరు

"వేలకొలది సైనికులను పంపుము కొంచెమైనను తీరికలేకయున్నాము. ...రైలు నిండుగా యుద్ధోపకరణములు మరియు సప్లైలు ఏదో ఒక మహత్తర కార్యము జరుగనున్నదను సమాచారము అతిరహస్యముగా వార్తా పత్రికలో చదువగలరు అని ఉత్సాహముతో పనిచేయుట సహజము. యుద్ధము జయప్రదముగలదు సహాయపడుచేయుట చూడదాను గర్వించదగిన విషయమే అయితే శత్రువునకు సైన్యపు చలనము, సప్లైలవిషయము అత్యావశ్యకమైనది ధారపరిచేముందే సంపదను ఉత్తరములను ఎట్లు అర్థగించి సమాచారమును తెలుసుకొనగలరు? ఇది సాధ్యమైన పనిగాదు అయితే ఉత్తరములోని సమాచారము ఒకరినుండి మరియొకరికి ప్రాణిసప్లైన శత్రువునకు కూడా ఈ సమాచారము తెలియుటకు అవకాశమున్నది

సైన్యపు చలనముగాని నౌకా ప్రయాణముగాని, యుద్ధసామగ్రులుచేయు కర్మాగారముల సమాచారముగాని వ్రాయక మూల్లాడికయున్న శత్రువునకు ఎట్టిసమాచారము తయారవుతుంది వారి ఆటలు సాగజాలవు.

ఒక్క మాటైనను ఆడకుడు

న్యూ ఢిల్లీలోని ఇన్‌ఫర్మేషన్ మరియు బ్రాడ్‌కాస్టింగ్ శాఖవారి ప్రకటన.

నీ భావి జీవితాన్ని గురించి బాగుగా ఆలోచించుకో!

ఇప్పుడు మీరు చేయు పనిపై మీ భావి జీవితం ఆధారపడివుంటుంది. కేవలం కాయ కష్టంతో తక్కువ జీతానికి తెలిసీ తెలియని పనిచెయ్యడానికీ, నైపుణ్యం చూపిన కొలదీ ఎక్కువ ధనం సంపాదించగల శౌర్యం యిచ్చే టెక్నికల్ ఉద్యోగాలు చెయ్యడానికీ బోలెడుతేడా కనిపిస్తుంది. మీరు మెట్రిక్యులేషన్ పరీక్షగాని, దానితో సమానమైన మరొక పరీక్షగాని ప్యాసయి వున్నట్లయితే పెద్ద జీతం సంపాదించే ఉద్యోగానికి సామర్థ్యం సంపాదించగలరు. యుద్ధం ముగిసిన తరువాత ప్రధాన పాత్ర వహించే అయిదు వృత్తులున్నాయి. నూతన భారత దేశంలో భవిష్యత్తును శోభాయమానం చేసుకోడానికి, మంచి జీతం వచ్చే ఉద్యోగాన్ని సంపాదించడానికి ఇప్పుడే మీరు అర్హత సంపాదించగలరు.

- ☆ నిపుణులయిన తరిఫీదుదారుల దగ్గర ఉచితంగా శిక్షణ పొందగలరు.
- ☆ మీరు చేరిన దినమునుంచి సంపాదన ప్రారంభిస్తారు.
- ☆ రక్షణ శాఖలలో మీ వుద్యోగం మీకు ఎక్కువ అనుభవాన్ని, నైపుణ్యాన్ని తెస్తుంది.
- ☆ యుద్ధానంతరం ఏ పరిశ్రమలోనయినా మంచి జీతంగల టెక్నికల్ ఉద్యోగం సంపాదించుటకు మీకు అర్హత వుంటుంది.

	జీతము.	శిక్షణ కాలములో (శిక్షణకు తీసుకొనబడినవాడు)	శిక్షణ తరువాత (సైనిక శాఖలలో నియమించబడినప్పుడు)
ఇన్‌స్ట్రుమెంటు మెకానిక్	(ఎ)	నెలకు రు. 59-4-0	నెలకు రు. 63 నుంచి రు. 94-14-0 వరకు
	(బి)	నెలకు రు. 44-4-0	
రేడియో మెకానిక్	(ఎ)	నెలకు రు. 59-4-0	నెలకు రు. 63 నుంచి రు. 94-14-0 వరకు
	(బి)	నెలకు రు. 44-4-0	
డ్రాఫ్ట్స్‌మెన్	...	నెలకు రు. 63-0-0	నెలకు రు. 78 నుంచి రు. 123 వరకు.
సర్వేయర్	...	నెలకు రు. 63-0-0	నెలకు రు. 78 నుంచి రు. 123 వరకు.

(ఎ) చేరినప్పుడు వయస్సు 17½ కు 30 కు మధ్య వున్నట్లయితే.

(బి) చేరినప్పుడు వయస్సు 17 కు 17½ కు మధ్య వున్నట్లయితే. 17½ సంవత్సరములు నిండిన పిమ్మట మొదటి ఆరునెలల శిక్షణకాలములో (ఎ) లోపలి జీతము వచ్చును.

ఎస్.లోలు కాకుండ తరిఫీదులోయున్న మెట్రిక్యులేట్‌లకు తరిఫీదు కాలమందు నెలకు రు. 45 లున్నూ, మెట్రిక్యులేట్‌లు కానివారికి నెలకు రు. 24 నుంచి రు. 26 వరకున్నూ పై అన్ని వృత్తులలో యివ్వబడును.

ఎస్.లోలు అయినవారికి జీతముతోపాటు భోజనం, బస ఉచితం, వైద్యచికిత్స ఉచితము, యూనిఫారమ్, బట్టలు, ఇంకా అనేక సౌకర్యాలు ఉచితం

విద్యా యోగ్యతలు. డ్రాఫ్ట్స్‌మెన్, అండ్ సర్వేయర్లు. అభ్యర్థులు సాధారణముగా మెట్రిక్యులేట్‌లు అయివుండాలి, మెట్రిక్యులేట్‌లు కానిచో, బాగా చదువు తెలిసి, ఈ వృత్తులలో తరిఫీదుయందు సామర్థ్యం పొంద గలిగియుండవలెను.

ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్స్ అండ్ రేడియో మెకానిక్స్. మెట్రిక్యులేషన్ పరీక్షగాని, దానితో సమానమైన మరొక పరీక్షగాని ప్యాసయినవారున్నూ మెట్రిక్యులేషనులో సమానమగు సైనిక విద్యాపరీక్షను ప్యాసుకాగల 9/10 జనూత్ వారున్నూ చేరగలరు.

వయస్సు. డ్రాఫ్ట్స్‌మెన్, అండ్ సర్వేయర్లు. మెట్రిక్యులేట్‌లు 16½ నుంచి 20 సం. వరకు. మెట్రిక్యులేట్‌లు కానివారు 17½ నుంచి 30 సం. వరకు. ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్‌లు, రేడియో మెకానిక్‌లున్నూ, 17 నుంచి 30 సం. వరకు.

శరీర దారుఢ్యము. ఆయా వృత్తులకు తగిన శరీర దారుఢ్యమున్నదో లేదోయని అభ్యర్థులు పరీక్ష చెయ్యబడుదురు. ఆ పరీక్షకు వారు అన్నివిధములా తగియుండవలెను.

ఇన్‌స్ట్రుమెంటు మెకానిక్


రేడియో మెకానిక్


డ్రాఫ్ట్స్‌మెన్

సర్వేయర్

ఇప్పుడు పూర్తి వివరములు ప్రాస్పెక్టస్‌ను వ్రాయండి. ప్రొవిన్షియల్ సర్వీసెస్ రిక్రూటింగు ఆఫీసర్, టెక్నికల్ ట్రేయినింగ్ స్కీము C/o సేపనల్ సర్వీసు లేబర్ బ్యూరో, సుందర్ మహల్, కేథడ్రల్ పోస్టు, మదరాసు.

AAA 1056

నోటీసు

నిట్టూరు గ్రామం కాపురస్థురాలైన సిద్ధవటం రామిరెడ్డి భార్య నాగమ్మ సర్వులకు తెలియచేయునదేమనగా — నా పెనిమిటి అయిన రామిరెడ్డి దుర్నడతలు గలవాడై పూర్వార్జితమైన భూములను అన్యాక్రాంతముచేయ పూనుకొన్నాడు నేను ఎప్పుడు 5 ఖానముల గర్భముతో యున్నాను నాకు కొమారుడు కలిగే పక్షమున సదరు అన్యాక్రాంతము సదరు కొనుగోలుదారు బాధించరు గనుక ఎవరున్ను సదరు భూమిని కొనకూడదని తెలుపడమయినది

సిద్ధవటం నాగమ్మ

టెండరు నోటీసు

మదరాసు, ఆర్డినెన్సు క్లోతింగ్ డిపార్టుమెంటులో అప్పటికప్పుడు నిలవబడి యుండు దిగువ తెలిపిన వేస్టు స్టోరులు దళారీవారికి 1-8-45 తేదినుండి ఆరు మాసములవరకు తీసుకొనిపోవుటకు ఇండియా గవర్నమెంటు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ డిస్పోజిట్సు, టెండర్లను కోరుచున్నారు (1) పాత సుక్కుగోనెలు, (2) తారుపోసిన పాత గోనెలు, (3) వాటర్ ప్రూఫు పాత గోనెలు, (4) పాత చాపలు సుక్కు, (5) లైన కాటన్ తునకలు రు 2/- లు నగదు చెల్లించిగాని పోస్టులో ఆర్డరు పంపిగాని దిగువ పంతకము చేసిన వారికుండి టెండరు పాత్రములు తీసికొనవచ్చును టెండర్లను సీలుచే, కవర్లపైన "వేస్టు స్టోరులకు" టెండరు అని వ్రాసి పంపవలెను టెండరు ముగింపు దినము 31-7-45 అని 15-8-45 వరకు అంగీకారముకొరకు వుంచుకొనబడును

కంట్రోలర్ ఆఫ్ సప్లయిస్ (డిస్పోజల్సు) సౌత్ ఇండియా సర్కిలు, మద్రాసు

బెంగాల్ నాగపూర్ రైల్వే.

పూరీలో రథ జాత్ర వుత్సవమునకు రైలు ప్రయాణ నిషేధము

కలరా నివారణకు టీకాలు

వేయించుకున్నట్లు 1945-వ సం॥ ఫిబ్రవరి 1-వ తేదికి పూర్వము కాకుండ, యీ విషయములో అధికారము పొందిన ఆఫీసరుగారి నుండి యివ్వబడినఒక సర్టిఫికెటు పొందియున్న తప్ప, తదితరులు 1945 వ సం॥ జూలై 20-వ తేదిమొదలు 31-వ తేదివరకు (రెండురోజులుసహా) దిగువ స్టేషనులకు ప్రయాణము చేయుచున్నట్లు తలంపబడినవారికి, ఒరిస్సా గవర్నమెంటు వారి వుత్తరువుల ప్రకారము యే తరగతి టిక్కట్లుగూడ యివ్వబడవు 1945-వ సం॥ ఫిబ్రవరి 1-వ తేది పూర్వము యివ్వబడిన యే సర్టిఫికెటు గూడ అంగీకరింపబడదు

కటక్	పూరి
బరంగ్	బలుగాన్
మంచేశ్వర్	గంగాధరపూర్
భువనేశ్వర్	కుహుర
రెటాంగు	కలుపరఘాట్
కుర్దా రోడ్	నిరకర్ పూర్
డెలాంగు	టపంగ్
సఖిగోపాల్	కెయిపడార్ రోడ్
మలాటిపట్ పూర్	

నోటు — పైన తెలిపిన టీకాల సర్టిఫికెటు, మిలిటరీ వుద్యోగులు, 3 యేండ్లలోపు బిడ్డలు, విషయములోను, ఒరిస్సా, డైరెక్టర్ ఆఫ్ హెల్తు అండ్ ఇన్‌స్పెక్టరు జనరల్ ఆఫ్ ప్రిజన్సు లేదా ఒరిస్సా, అసిస్టెంటు డైరెక్టరు ఆఫ్ పబ్లిక్ హెల్తుగార్లు యిచ్చిన సర్టిఫికెట్లుగలవారి విషయములోను అవసరము లేదు

కమ్మర్షియల్ ట్రాఫిక్ మేనేజరు,
బి. ఎన్ రైల్వే, కలకత్తా

RIMI PRODUCTS

ప్రాడక్టులు

వైద్యులకు సహాయకారిగా నుండి రోగులకు గుణము కలిగించును

అమియోపిల్ పాండురోగమునకు (రక్తక్షీణతకు) నిస్సత్తువునకు అమోఘమైన మందు ధర 20 బిళ్లలు రు 1-14

కలోకిల్ అన్నివిధములైన కొప్పులకు దివ్యౌషధము అజీర్ణపు కడుపునొప్పులను, గుండెనొప్పులను తలనొప్పిని పార్శ్వపునొప్పులను తగ్గించును బహిష్టు నొప్పులు (దుట్టుకుట్టు) కూడా వెంటనే తగ్గించును ధర 12 బిళ్లలు అ 8

పి ఎస్ అర్ 3 బలమునకు, ధాతుపుష్టికి, కామశక్తికి యుక్తమైనమందు వీర్యమును వృద్ధిపఱచి ఎల్లరకును దాంపత్య జీవితానందము కలిగించును ఇది పురుషులకుమాత్రమే, ధర 25 బిళ్లలు రు 5/-

పైరెక్సిల్ మలేరియా జ్వరమునకు ప్రసిద్ధిగాంచిన దివ్యౌషధము ఆరంభదశలో నున్న బోదజ్వరమును మిగత అన్నిజ్వరాదులను (టైఫాయిడ్ తప్ప) నివారించుఔషధము ధర 10 బిళ్లలు అ 10

వివరములు యేజన్సీధరలు మాన్యుఫాక్చరర్లనుండి తెలిసికొనవచ్చును

THE RESEARCH INDIAN MEDICAL INSTITUTE LTD,
103 Armenian St G T Madras

సహకార ఉద్యమ లక్ష్యాలు

రిజిస్ట్రార్ సత్యనాధన్‌గారి వివరణ

కాకినాడ సహకార కేంద్ర బాంకు రజతోత్సవం

కాకినాడ, జూలై 16 శ్రీ ఏ రామలింగ చెట్టియార్ ఎం ఎల్ సి (మద్రాసు రాష్ట్రీయ కో-ఆపరేటివ్ బ్యాంకు అధ్యక్షులు), గారి అధ్యక్షత క్రింద నిన్న సాయంకాలం అన్నదాన సమాజభవనములో కాకినాడ కో-ఆపరేటివ్ సెంట్రలు బ్యాంకు రజతోత్సవం జరుపబడెను సహకారోద్యమ ప్రచారకులు, నాయకులు చాలమంది సభకు విచ్చేసిరి వచ్చినవారికి బ్యాంకి అధ్యక్షులు శ్రీ పైడా వెంకటనారాయణగారు స్వాగతమొసంగిరి మిస్ అనసూయ, బి ఏ, మిస్ నీలాదేవిగార్లు ప్రార్థనగీతములు పాడిరి

సహకార పతాకమును రావుసాహెబు పి కేశవరావు, బి యే, బి యల్; (మద్రాసు రాష్ట్రీయ కో-ఆపరేటివ్ బ్యాంకు ఉపాధ్యక్షులు) గారు ఎగురవేసిరి

సభాప్రారంభోత్సవమును జరుపుచు శ్రీ డబ్ల్యు ఆర్ ఎస్. సత్యనాధన్, ఐ సి యస్ మద్రాసు కో-ఆపరేటివ్ సొసయిటీల రిజిస్ట్రారుగారు యీ బ్యాంకి హద్దులో 761 గ్రామములున్నప్పటికి 190 గ్రామములోనే సహకారపరపతి సంఘాలేర్పడుట తాము సంతర్పించితమనిరి. ఇంకను అనేక గ్రామములలో సంఘాలేర్పరచాలనిరి ఈ సంఘాలు ముఖ్యంగ రైతు క్షేమం ఆలోచించాలనిరి రైతుపని బాగానేవుంది యుద్ధంవచ్చాక, ధరలు పెరిగాక అని ఎవరైనా అనవచ్చు బాకికి నాజవాదేమంటే రైతాంగంలో హెచ్చుభాగము యిప్పటికి పూరుపడ్డీ, సుఖంగా డబ్బు కావలసిన పరిస్థితిలోనే వున్నారని చెబుతా రైతుఋణమీద పాహుకార్లు, బనియాలు అభివృద్ధిపొందుటలేదా? కో-ఆపరేటివ్ ఉద్యోగాశేయము విరిగి తమ హద్దులలో వుంచాలనే కదా? మన ఆశయం నెరవేరిందా? అనేకచోట్ల సరకు పండించి దాని మార్కెటులో ప్రవేశపెట్టడానికి డబ్బులేక బాధపడుచూన్న రైతాంగాన్ని నే నెరుగుదున వారికిసహకారసంఘాలు, సెంట్రలుబ్యాంకులు తోడ్పడలేదు ఇంకోసంగతి ఋణపరిష్కార చట్టము ప్రకారము 6¼% వడ్డీ నిర్ణయింపబడితే 7½ లేక 8% గ్రామ సహకార పరపతిసంఘాలు రైతులవద్దనుంచి యిచ్చిన అప్పులకు వడ్డీ తీసుకొంటున్నారు ఇది న్యాయముకాదు నష్టములో దీనికొక మిత హాయింపు వున్నదని వారు ఇంతకాలం దాని ఉద్దేశ్యము గట్టిగా నిలబడిన బ్యాంకులు హెచ్చువడ్డీలేటుగా నిలుపబలేనని కారు కాబట్టి హెచ్చువడ్డీరేటు బరువు రైతునెత్తిమీద పడకుండా మీ బ్యాంకు చెయ్యాలని నా కోరిక

మరియు సత్యనాధన్‌గారిట్లు చెప్పిరి మీరు పార్టు టరమ్ లోన్సుమీదే దృష్టి కేంద్రీకరిస్తున్నారు మీడియమ్ టరమ్, లాంగ్ టరమ్ లోన్సు వదిలేస్తున్నారు కాబట్టి వీని సందర్భంలోకూడా రైతుకు సహాయపడాలి

మనదేశంలో నూటికి 70 మంది వ్యవసాయంమీద ఆధారపడి, నూటికి 90మంది గ్రామాలలో నివసిస్తున్నారు వ్యవసాయదారుల ఆర్థికపరిస్థితి వృద్ధిచేయడానికి ప్రయత్నము జరుగుటలేదు భారతదేశంలో యుద్ధానంతర పునర్నిర్మాణ ప్రణాళికలు చాలా తయారవుతున్నాయి దేశాన్ని పారిశ్రామికంగా నెయ్యాలని చూస్తున్నారు కాని నేను చెప్పగలను, ఇండియా ఇంగ్లాండువలె పారిశ్రామిక దేశము కావాలదు అట్లనుటకూడ హాస్యాస్పదము కాదు కావలసించేమంటే వ్యవసాయానికి, పరిశ్రమలకు సరియైన తూకం ఏర్పడాలి నిలిచిన పరిశ్రమలకు తగిన ముడిపదార్థాలు సరఫరాకావాలి దానిమీద ఆధారపడే ప్రజలకు కావలసిన భోజన సామగ్రి యివ్వాలి. కాబట్టి యీ దేశంలో వ్యవసాయ జనాభాకు ఎప్పుడూ పైచేయే యుండును వ్యవసాయకుల అభివృద్ధికి సహకారులు బాగా తోడ్పడాలి అని నేను మిమ్ములను హెచ్చరించుచున్నాను అని సత్యనాధన్‌గారు ఉపన్యాసము ముగించిరి

శ్రీరామలింగ చెట్టియారుగారు రైతుకు ఆహార ఉత్పత్తికి కావలసిన ఋణపరికాక అతని కుటుంబ లేక న్యాయబద్ధులకు కావలసిన ఋణము కూడ సహకార బ్యాంకులు యివ్వవలసి యుండునని, గ్రామపునర్నిర్మాణమున ఎల్లరు తోడ్పడవలసిన పని హెచ్చరించుచు ఉపన్యసించిరి

సహకారోద్యమములో కొన్ని మార్పులు అవసరమనిరి మోటారు కారులు, ఎయిరక్రాఫ్, ఇండస్ట్రీలు వర్ధిల్లు మున్నగు పాటికే పారిశ్రామిక ప్రణాళికలు పనికి వచ్చునుగాని మిగతా విషయములలో భారతదేశము గృహ పరిశ్రమల వృద్ధి చేసికొని స్వయంపోషక సిద్ధాంతంమీద గ్రామాలు పునరుద్ధరించుకోవాలని చెట్టియారుగారు చెప్పిరి కేవలం భారతదేశం పెద్ద పారిశ్రామిక దేశంగా మార్చాలని ప్రయత్నిస్తే నిర్వ్యాపారత హెచ్చిపోతుందని చెట్టియారుగారు అభిప్రాయము వెలిబుచ్చిరి ప్రజావసరాలకు కావలసిన పద్ధతిని సహకార బ్యాంకులు పనిచేయవలసి యున్నదని నొక్కి వక్కాణించిరి

రావుసాహెబు మాదిరెడ్డి సీతారామయ్య నాయుడుగారు కాకినాడ సహకార సెంట్రలు బ్యాంకు రిపోర్టు చదివిరి

శ్రీయుతులు జటావల్లభుల పురుషోత్తం దేవులపల్లి కృష్ణశాస్త్రి, పి శ్రీరామ ప్రభృతులు సహకారోద్యమ విధుల నురించి ఉపన్యసించిరి

రాష్ట్రవార్తలు

చినగంజాం

దారం వెంకటరెడ్డిగారి అధ్యక్షతన 9 న జరిగిన చినగంజాం రైతు కాంగ్రెసు సభలో కె రాధాకృష్ణరెడ్డి, కె రామిరెడ్డిగారులు ఉపన్యసించారు

బెజవాడ

కొల్లూరుకి సిమ్మిల్ యింగిలీస్ హాస్పిటలుకు శ్రీ కొంగి రామమూర్తిగారు నేడు ప్రారంభోత్సవం చేశారు. ఈ హాస్పిటలుకు నిర్వహిస్తున్న శ్రీ నరసింహరావుగారు హాస్పిటల్ స్థాపనాదిక చరితం తెలిపారు రామమూర్తిగారు ఉపద్రవిస్తూ గవర్నరు పంపిన సందేశం చదివి వినిపించారు. ఇక్కడ ఇంగులో పని సరిగ్గా జరుగుచున్నందుకు సంతసించారు

చిలమకూరు

కడపజిల్లా కమలాపురం తాలూకా చిలమకూరు గ్రామంలో రం వెంకటరెడ్డిగారు అధ్యక్షులుగను, చూచుపల్లె సుబ్బారెడ్డిగారు ఉపాధ్యక్షులుగను మరి 15 మంది సభ్యులతోను 9 న రైతుసంఘం స్థాపన అయినది సదరు త్వరలో పంచాయతీబోర్డు స్థాపించాలని తీర్మానించుకున్నారు.

కర్నూలు

శ్రీయం రామబ్రహ్మంగారి అధ్యక్షతన కర్నూలు యువజన సంఘం వారు లక్ష్మణరాయ వర్ధంతిని కర్నూలులో 13 న చేశారు. సి వెంకటరమణశర్మ, రుద్రుపల్లి సుబ్బాశాస్త్రి, సి హనుమంతరావు, గుర్రం వెంకటరెడ్డిగార్లు లక్ష్మణరావుగారిని గూర్చి ఉపన్యసించారు

జగ్గయ్యపేట

జగ్గయ్యపేట-చేసేల సంఘంవారు 9 న సమావేశమై కీర్తిశేషులు గుర్రం సూర్యనారాయణగారి మృతికి పరితపించారు

ఆత్మకూరు

పొలాది నారాయణచెట్టిగారి అధ్యక్షతన ఆత్మకూరు గ్రామంలో జరిగిన విద్యార్థుల సభలో పి బసిరెడ్డి, యం నారాయణరెడ్డి మున్నగువారు విద్యార్థి కాంగ్రెసును గురించి ఉపన్యసించారు

దామరపాకం

జూలై 15 న శ్రీ నాగేశ్వర గ్రంథాలయ "తృతీయ వార్షికోత్సవము" శ్రీ రువ్వూరి సంజీవిరెడ్డిగారి అధ్యక్షతన జరిగినది శ్రీ పంతులుగారి జీవిత, ఔదార్యములనురించి నల్లూరి సుబ్రహ్మణ్యంగారు ఉపన్యసించినమ్మట, కార్యదర్శిచే నివేదిక చదువబడి ఆమోదింపబడినది (స్వ వి)

చిత్తూరు

ప్రభుత్వమువారు ఈ ఊరిలో లిమిటెడ్ కంపెనీ ఒకటి పెట్టి తద్వారా నూనెతీ యంత్రాల స్థాపించుటకు అనుమతించినారు మామూలుగా ఉపయోగించే నేయి ఆవుపాలు, గేదెపాల నుంచి వెన్నతీసి, కాచినందున లభిస్తున్నది దీనికి తోడు మామూలుగా విత్తులనుంచి కాయల నుంచి నూనె తీస్తున్నారు కాని శాస్త్రపద్ధతులవలన యిలా నూనె విత్తునుంచి కాయల నుంచి తీసి, ఆ నూనెను పరిశుద్ధి చేసినంగున చాలగ ఏమీ లేని నెయ్యి వంటి పదార్థము తయారవుతున్నది నెయ్యి లభించని జన సామాన్యం చాలా వరకు యిలా నూనెనుంచి లభించే నేతినే వాడుతున్నారు మదరాసు ప్రభుత్వమువారు రాష్ట్రంలో యిలాటి నూనె యంత్రాలు పెట్టే విషయం ఆలోచించి ఏడింటికి నిశ్చయించుకున్నారు వాటిలో యిరొకటి

నంద్యాల

నంద్యాల పురసంఘం చైర్మన్ యెలిశెట్టి కొండయ్యశెట్టిగారి అధ్యక్షతన 16వ జరిగిన జనాబా దాదేఖాన్ పీరాసాహెబుగారిని ఆర్బిట్రరీ ఎడ్వైజరీ కమిటీలో సభ్యునిగా ఎన్నుకొన్నారు.

కర్నూలుజిల్లా ముస్లింలీగువారు సమావేశమై దీన్నాగారంటే తమకుగల నమ్మకం నెల్లడించారు

పశ్చిమ జిల్లాలలోను సిపాయీలను జేర్చేపని శ్రేష్ఠంగా చేసినందుకని యస్ యం రహంతుల్లాగారికి బెంగుళూరు హెడ్ క్వార్టర్స్ రిక్రూటింగు ఆఫీసువారు పతాకమిచ్చి గౌరవించారు.

ఒరిస్సా శాసనసభ

కాంగ్రెస్‌పార్టీ

కటకం, జూలై 15 నే డిక్కడ రాజకీయ సమావేశాలుగాక వాటిలోకల్లా ముఖ్యమైనది ఒరిస్సా శాసనసభా కాంగ్రెసుపక్ష సమావేశము గూరు సంవత్సరాల అనంతరం నేటికి సమావేశమైనది పార్టీకి ప్రకృతం లీడరు స్వామి విచిత్రానందదాసుగారు, ఈ మూడేళ్లసంగతి చదువర్చాలను వివరించారు ఆహూతులయిన హరికృష్ణ మొహతాబ్ గారు రాజకీయ పరిస్థితి వివరించి రెప్పి పార్టీ చురుకుగా పని చేయవలెనన్నారు పార్టీ సభ్యులు కొందరు ఈ మూడేళ్లలో ప్రవర్తించిన తీరిబాగ్గురకు వచ్చింది మొత్తం శాసనసభ్యులు 60 2 స్థానాలు ఖాళీపడిఉన్నవి మిగిలిన 58 లోను కాంగ్రెస్ పార్టీ వారు 30 మీరిలో 4 గురు ఇంకా జైలులో ఉన్నారు. 8 గురు స్వస్థలాలకు రాలేదు 28 గురు హాజరైనారు

మదరాసు రేడియో

జూలై 20 శుక్రవారం

(వి యు యం. 211 మీ) ఉ॥ 9-30. మ॥ 2-30 వైదేహి విజయరాఘవన్ **మ॥ 1-0** మహిళామండలి **మ॥ 2-10 సా॥ 7-15** యం షణ్ముగసుందరం **సా॥ 4-03** పిల్లలకై తెలుగులో ప్రసారం **సా॥ 5-30** పి జి కోదండపాణి (మురళి) **6-0** జంట్రసమ్మేళనం **రా॥ 8-0** సంఘ పురోగమనం ఆర్థికవ్యవస్థలు (తెలుగుప్రసంగం) **8-15** కే వెంకట్రామయ్యర్ **రా॥ 10-0** రికార్డులు

మదరాసు 2 ఉ॥ 7-40 మ॥ 2-5. తెలుగులో వార్తలు **సా॥ 6-50** రసకరంగిని **7-15** గ్రామీయులకై తెలుగులో ప్రసారం **రా॥ 9-30** దేవరోట నారాయణ అయ్యంగారు (వీణ)

* *

తిరుచినాపల్లి రేడియో

సా॥ 5-0 కల్పకం నారాయణన్ **సా॥ 6-0 రా॥ 8-45** యస్ ఆర్. గోవిందస్వామిపిళ్ల సోదరులు (నాగస్వరం) **రా॥ 8-0** రికార్డులు **రా॥ 10-0** తిరుచినాపల్లి ఆర్కెస్ట్రా

మదరాసు ధరలు

మదరాసు, జూలై 18

వేరుశెనగ (531 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తా గిడ్డంగులు) గ్రేడరకం పెషిన్‌పస్సు డిలివరీ 74-0-0 75 0-0 వేరుశెనగనూనె (ఇంగ్లీషు కాండి 500 పౌను గలది) 1-కి రెక్టిఫైడు స్టాకులేదు ఎక్సుపెల్లర్ (సల్ఫేటాక్సుతో నగా) రు 171-0-0 వెంకాయనూనె 33 పౌనుగల డబ్బా 1-కి 21 0-9 కొబ్బరికాయలు (సిలోనురకం) 1100-కి 130-0-0 150-0-0 కొండోరకం కొరకాపరా 95-0-0 105-0-0 ఆముదము (మిల్ డిలివరీ) ఎక్సుపెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులుగలది 190 0-0. తక్కెర కాస్టుపు 52-6-1 53-0 4

బంగారు వెండి నేటి మధ్యాహ్నం 1 గంటకు నవరను 1-కి (పిల్లరధర) 54-4-0 పెట్లా బంగారు తులం 79-14 0 పీసువెండి తులం 100-కి (రెడి) 138-12-0 తులం వెండి 1-కి 1-7-0.

నూలుధరలు

మధురమిల్సు — 20 నెం బూడిదెరంగు (10 పౌ) రూ 11-9-0. 40 నెం బూడిదెరంగు (10 పౌ) 17-14-0. 60 నెం. బూడిదెరంగు (5 పౌ) 19-0-0. 80 నెం బూడిదెరంగు (5పౌ) 25-0-0. కోయంబత్తూరు మిల్సు - నం 20½ కంబోడియా (10 పౌ) 11-10-0 40 నెం. కామదేను (10 పౌ) 17-14-0. 40 నెం ఇతరరకాలు (10పౌ) 17-14-0. 60 నెం. కొత్తరి మొదటిరకం (5 పౌ) 19-0-0. 60 నెం కొచ్చిన్ (5 పౌ) 19-0-0. 80 నెం. ఇతర రకాలు (5 పౌ) 25-0-0. 100 నెం. ఇతర రకాలు (5 పౌ) రూ 32-8-0

లండన్ వెండి మార్కెటు

లండన్, జూలై 17

వెండి వ్యాపారం మందంగా నుంటూ అతి స్వల్ప వ్యాపారం జరిగెను

	నిన్నటి ధర	నేటి ధర
హాజరు	25⅛	25⅛
వాయిదా	25⅛	25⅛

బంగారు

నున్నితమైన బంగారుకడ్డీలు ఔన్సు 1-కి

హాజరు	పౌ 8-12 3	పౌ 8-12 3

లండన్ వేరుశెనగ మార్కెటు

లండన్, జూలై 17

వేరుశెనగలు కొరొమాండల్ పస్సు – ఇండియా. తూర్పుకోస్తా నడుకు ఎన్సు 1 కి నామకం

	నిన్నటిధర	నేటి ధర
	పౌ 32-0-0	పౌ 32-0-0

1 టో పశ్చిమకోస్తా నడుకు ఎన్సు 1 కి నామకం

	పౌ 32 0-0	పౌ 32-0-0

న్యూయార్కు దూదిమార్కెటు

న్యూయార్కు, జూలై 17

న్యూయార్కు దూది జూలై	Deleted					
అక్టోబరు	22 81	/ 22 83	డిసెంబరు	22.80	/ 22 80	
జనవరి	22 77	/ 22 77	మార్చి	22.76	/ 22 77	
మే	22 76	/ 22 79	జూలై	22 54	/ 22 54	
అక్టోబరు	22 01	/ 22 03	డిసెంబరు	22 01	/ 22 03	

బిడింగ్ హాజరు	23.26
అక్టోబరు (గరిష్టధర)	23 03
(కనిష్టధర)	22 75

అక్టోబరు వాయిదా ధరలు

నేటిప్రారంభం నెం	23 03
,,	23 03
టి ముగింపు నెం	23 81
నిన్న ,,	23 07

కాయు
గంటలలో వీర్యవృద్ధి గల్గించు దివ్యౌషధము

వధువు కావలెను

ఇరువదిమైదు సంవత్సరముల వయస్సుకలిగి గౌరవ సాంప్రదాయమునకు రెండు, యం ఎ యల్ యల్ బి డిగ్రీలు పొంది అడ్వకేటుగా రాబోవునట్టి సమ్మ యువకునకు అగిన వధువు కావలెను మంచికట్నము కాదనియుండును వివరములకొరకు ఈ క్రింది అడ్రసుకు వ్రాయగోరెదము

బాక్సు నెం 919
C/o ఆంధ్రపత్రిక, మదరాసు

వేలము అమ్మకము

మంచిస్థితిలో వున్నవి 12 యినువ రైల్వే రెయిల్సు, 12 సెకండ్ హ్యాండ్ 400 సి పి పెట్రోమాక్సులైట్లు యీనెల 30 వ తేది మ॥ 2 గంటలకు పంచాయితీబోర్డు ఆఫీసులో, దినవ సంతకముచేసినవారిచేగాని లేదా వారి అధికారము వొందినవారిచేగాని బహిరంగవేలంలో అమ్మబడును

యెగ్జిక్యూటివ్ ఆఫీసరు,
పంచాయతీబోర్డు ఆఫీసు, ఆత్మకూరు,
కర్నూలుజిల్లా, 8-7-1945

నోటీసులు

అమలాపురం సబ్ కోర్టులో
O S 29 of 1931 I A 406 of 1945
పిటీషనరు (5 ప్రతివాది)
వాడ్రేవు చినవెంకటరత్నంగారు
రెస్పాండెంట్లు (వాగ్లు)
నందివాడ విశ్వేశ్వరావుగారు వగైరా

రాజోలు తాలూకా పలివెల గ్రామ పత్రముకు పయి కోర్టువారివల్ల అప్పాయింటు కాబడిన ట్రస్టీలలో వకరను రావుసాహెబు ముసునూరి సచ్చిదానందంగారు కాలం చేసినందువలనున్నూ మేనేజింగు ట్రస్టీ అరు పిటీషనరుగారి టరము (term) 26-4-45 తేదితో ఆరు అయినందువలనున్నూ వారల స్థానానే కొత్తి ట్రస్టీలను నియమించుటకున్నూ, మిగుల మేనేజింగు ట్రస్టీని దొన్నుకొనుటకున్నూ వుత్తరవు యిస్తించు మని పై నెంబరున పిటీషనగు పిటీషను దాఖలుచేసిన పైన ది 23-7-1945 తేది పగలు 11 గంటలకు వాయిదావేయబడి పలివెలగ్రామంలోనున్నూ ఆ పరిసర గ్రామములలోనున్నూ టముకు మూలముగా ప్రచురణచేయుటకున్నూ సదరు ట్రస్టీల పదవి కాలయువారు దరఖాస్తు, చేట్టుకోవలసి యున్నదగిన్ని వుత్తరువు అయినదని యింగుమూలముగా తెలియచేయడమువున్నది దరఖాస్తుదార్లు తమ దరఖాస్తులను పైతేదిలోగా యీ కోర్టుకు పంపుకునేది

23-7-45 తేదిని 11 గంటలకు పైకోర్టు వారియెదుట హాజరు కావలెను

అమలాపురం } గిడుగు వెంకటరత్నం,
6-7-45 } B A B L
పిటీషనరు తరపు వకీలు

తలనొప్పి
వేదనా నయమయింది

తలపగిలేటంత తలనొప్పితో బాధపడినా రెండు లేక మూడు యాస్పిల్ బిళ్లలతో తలనొప్పి పోయింది యాస్పిల్ శాస్త్రీయపద్ధతులతో చేయబడింది తలనొప్పులను, ఇతర బాధలను వెంటనే నమ్మకంగా నివారించుటకుగాను విశిష్టమైన దినుసులు చేర్చబడినవి.

• నిరపాయమైన
• అమోఘమైన
• శీఘ్రనివారణ

యాస్పిల్

మూడు బిళ్లలు ఒక ఆణా

ఓరియంటల్ ఫార్మాస్యూటికల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, బొంబాయి

OPIL 5-TL

ఉచిత బహుమతులు

రు. 10,000 ఖరీదు గలవి

అంతా సరియైన యెండ్రలు పంపవారికి యివ్వబడును ప్రవేశరుసుములేదు ఇందులో 9 గదులు కలవు

2		
	5	
		8

ప్రతివరుషగాగాని డయాగ్నల్సుగాగాని యెటుకూడిన మొత్తము 15 వచ్చేటట్లు ఖాళీగళ్లలో అంకెలు వుంచింది ప్రతి అంకె ఒకసారే వ్రాయవలెను షరతులు —(1) నాదా కాగితంమీద యెన్ని యెండ్రలయినా పంపవచ్చు (2) యెండ్రదారుసుములేదు (3) ఉచితబహుమతులు పొందుటకు ప్రతివారికి అవకాశములుకలవు, (4) బహుమతుల జాబితాయున్నూ పూర్తి వివరములున్ను మీ సొల్యూషనులు చేరినవెంటనే పంపబడును. (5) సొల్యూషనులతో మీ పేరు, పూర్తి అడ్రసుకలిగి, స్టాంపు అంటించిన కవరు పంపవలెను (6) మేనేజరు తీర్పు బాధ్యము బహుమతులు యింగ్లీషులోనే వ్రాయవలెను

మీ సొల్యూషనులు దిగువ అడ్రసుకు పంపుడు

Manager —
UNITED SALES SERVICE
HALQA No. 47, LAHORE.

శ్రీకృష్ణ ఆయుర్వేద ఫార్మసీ,
స్థాపితము 1918 హెడ్ ఆఫీసు: పలూరు.
శాస్త్రోక్తముగా, తయారుకాబడి, గుణవంతములైన
సమస్త ఆయుర్వేద ఔషధములు, దొరకును,
కేటలాగు పలహా ఉచితము

వానికి బలము మరియు ఆహారము యెక్కువ అవసరము



....వాడు పుష్టి కరముగాను బలముగాను వుండవలెనంటే

మీ పిల్లల ఆరోగ్యము యిప్పుడు మీరిచ్చే ఆహారముపై ఆధారపడుతుంది పిల్లవాడు పెద్దయిన తరువాత మంచి బలవంతుడుగా వుండాలంటే పుష్టికరమైన ఆహారము ఎక్కువగా కావలెను కనుక ఎదుగుతున్నప్పుడే పుష్టికరమైన ఆహారము యివ్వవలెను ఆహారపదార్థములన్నిటిని బలమునిచ్చు సట్లు చేయుటలో డాల్డారోడ్పడుతుంది. విటమిన్లతో కూడుకొనిన యీ వంట పదార్థములో మీకుటుంబమునకు కావలసిన ఆహారమును చేసుకోండి ఇది అన్ని పదార్థములకంటే ఎక్కువ బలమునిచ్చు ఆహారము సప్లయి చేయును ప్రతివారికి అన్ని వయస్సులలోను బలము అవసరం

విటమిన్లతో నిండిన

డాల్డా

పుష్టిని యిచ్చును

HVM 39-304 40 TL
THE HINDUSTAN VANASPATI MANUFACTURING CO., LTD

Edited, Printed & Published by S Sambhu Prasad at the Andhra Patrika Press, No 7, Thambu Chetty Street, G T Madras.